శ్రీ దోమాడ యుద్ధము
రచన: సోమరాజు రామానుజరావు

పీఠిక.

ఇది నీలాద్రిరాయణింగారికిని, పెదమహీపతిరాయణింగారికిని పిఠాపురప్రరాజ్యంబుకొఱకు దోమాడవద్ద జరిగిన యుద్ధము. చరిత్రాత్మకమైన పద్మనాయక (దోమాడయుద్ధ) కథ. ఇయ్యది బొబ్బిలియుద్ధానంతరమున అయిదారు సంవత్సరములలో (క్రీ॥ శ॥ 1763) జరిగినట్లు దెలియుచున్నది. ఇందు పద్మనాయక సేనానాయకుల ప్రభుభక్తివిశ్వాసంబులును, వారల యవక్రవిక్రమపరాక్రమాదులును వెల్లడి యగుచున్నవి. ఇందచ్చటచ్చట స్వకపోలకల్పితంబు లుండినను అతిశయోక్తులతోడను, అనవసరమగు వర్ణనాదులతోడను నింపక పండిత పామర జనైక వేద్యమగునట్లు సులభశైలిని వ్రాసినందుల కెంతయు సంతసంబగుచున్నది. ఈ చరిత్రంబును చిత్రాడపురనివాసులగు శ్రీరావు వేంకటరాయణింగారి జ్యేష్ఠపుత్రులగు శ్రీరావు సత్యనారాయణమూర్తిగారు చెన్నపురి 1919 సం॥ లో కార్యార్థమై యరిగినప్పుడు ఓరియంటల్ లైబ్రరీలో మెకంజీవాల్యూము నెం 5 రు జల్లూరుకైఫయతునుండి సంపాదించితిమనియు, సద్దాని నవలారూపకముగ పెక్కు ఆంధ్రనవలాగ్రంథకర్తయగు సోమరాజు రామానుజరావుగారిచే వ్రాయించితిమనియు, లోకంబునకు వెల్లడియగునిమిత్తమై శ్రీరామవిలాసగ్రంథప్రచురణాలయమునఁ బ్రకటించుఁడని కోరి 10-9-21 సంవత్సరమున మాకొసంగిరి. మూలనుదాగియున్న యీసుప్రసిద్ధచరిత్రమును బయటబెట్టిన శ్రీరావు సత్యనారాయణమూర్తిగారెంతయుఁ బ్రశంసనీయులు. వారి భాషాభిమానమును వెల్లడించినందులకై వారికెంతయుఁ గృతజ్ఞులము. ఈచరిత్రయందుండు పాపయ్యగారివల్లనే యిప్పుడు ప్రస్తుతము చిత్రాడగ్రామములో పాపయ్యగారితోట, చెఱువు అని పిలువఁబడునవి యీయనచే నిర్మింపఁబడినవని చెప్పఁబడుచున్నవి. ఇంకను యీయుద్ధములో చనిపోయిన యినుపాలవారు అనే వెలమదొరలయొక్క నివేశనస్థలమును, చిత్రాడపాలిమేరవద్ద వారిపేరున పిలువఁబడుచున్న తోటయును గలవు. గంగాధరుఁడు చేసిన కుట్రలగుఱించి బంధుజనులు దుర్గుణములగూర్చియు కీర్తిశేషులైన పీఠికాపురాధీశులగు శ్రీరాజా గంగాధర రామారావుగారు కూడ వగచుచు అవసానకాలమువఱకు దూషించుచుండిరట. ఇందు లోపములుండిన దెలిపినయెడల ద్వితీయముద్రణంబున సవరించుకొనియెద.

చిత్రాడ,
4—10—21.

ఇట్లు,
చెలికాని లచ్చారావు.

ఉపక్రమణిక.

I.

ఆంధ్రదేశచరిత్రంబున అత్యంతప్రశస్తి వహించిన బొబ్బిలిమహాసంగ్రామ మిట్టే నడచిపోయెను. కొంతకాలము శాంతభావము దృశ్యంబయ్యె. బొబ్బిలియుద్ధంబున ఆంధ్రశక్తి నండగంభీరస్వరూపమును ధరించి విజృంభించె, వీరాధివీరులగు నామె పుత్త్రులనేకులు రణశయనం బలంకరించిరి. వారి పవిత్రాత్మలు వీరస్వర్గంబున కేగినవి. రంగరాయఁడు వెంగళరాయఁడు శార్దూలభయంకరాకారుఁడగు తాండ్ర పాపయ్య నరసరాయఁడు ధర్మారాయఁడు వెంకయ్య అను ప్రచండనామంబులు, వీరాగ్రేసరులు భారతిపుత్త్రులకు చిరస్మరణీయంబులయ్యె. ఈ గడచిన కొన్నాళ్లకు ఆంధ్రదేశంబున బ్రసిద్ధంబగు మఱియొకయుద్ధంబు పద్మనాయకులమధ్య దోమాడయను గ్రామంబున సంభవించె. ఇద్దానిని గుఱించియే యీగ్రంథంబున పేర్కొనఁబడియుండె.

II.

ఈ యుభయ యుద్ధంబులందుఁ గల ప్రభువులకు ప్రభ్వీణులకుం గల సంబంధబాంధవ్యంబుల గుఱించియు, ఈ వీరవనితలు దేశమునకు దెచ్చిన కీర్తినిబట్టియు, వీరి పవిత్రజన్మస్థానాదికప్రాశస్త్యంబుల గుఱించియుఁ గొంత విమర్శనాపూర్వకంబుగా ముచ్చటించ విరమించ నిచ్ఛగించితిని. ఈ నారీమణు లిరువురు నప్పచెల్లెండ్రును చెలికానివారి యాఁడుబిడ్డలునై యుండిరి. ఈ చెలికానివారు పూర్వమునుండియు నేటివఱకు మూర్ధాభిషిక్తులగు సంస్థానాధిపతులతోడ సంబంధబాంధవ్యంబులు నెఱపుచు (చెలికానివారికిని చిన్నచిన్న జమీలు గలవు.) ప్రభుసమానులై పద్మనాయకులం దగ్రగణ్యులై బరగుచుండిరి. కశింకోటసంస్థాన మొకప్పుడు చెలికానివారిదై యున్నట్లు వాడుకయై యున్నది. కారణాంతరములవల్ల బ్రహ్మణాధీనమైనట్లు తెలియుచున్నది. యుద్ధమందున్న చెలికాని వెంకయ్య జమీందారుఁడుగాను రంగారావుగారి మామగారైనట్టును మల్లమ్మదేవి వీరింటిబిడ్డయైనట్టును రంగారాయచరిత్రయందు—

"సీ॥ తనతమ్ము నపనిద్ర ♦ ధైర్యు మహాశౌర్యు వెంగళరాయ భూ ♦ విభుని నొకనిఁ
తనదుమామ నమేయ ♦ దర్ప దర్పాధీశు చెలికాని వెంకయ ♦ క్షితిపు నొకనిఁ
తనబాంధవుని రిపూ ♦ త్కరవనీఘోరదవాగ్ని దామర్ల ♦ ధమ్మన్న నొకని"

యనియు, మఱియు,

మ॥ "లలితాటోపవిభూషణంబగు రణో ♦ ల్లాసైక సంజాత ని

శ్చలస్థైర్యం బతి ... ... ని
ర్మలబుద్ధిం జెలికాని వేంకటపతి ♦ క్ష్మాపాలచంద్రుం డొగిఁ॥"

అనియు, తే॥ "అతఁడు సభిమానరక్షణా ♦ ర్హ పరిచార .... నంతిపురికేఁగ" అని వెంకయ్య రంగారాయుని మామగాను, పృథ్వీపతిగాను జెప్పఁబడుచున్నది. అంతఃపురికేగుటచే దగ్గఱబంధువుఁడుగాను పరిగణింపఁబడుచుండె. (పద్మనాయక వెలమలలో పినతండ్రి పెదతండ్రి వీరి పుత్రులకుఁ దక్క తదితరబంధువులయెడల గోషా పాటింతురు) గాన మల్లమాంబ చెలికానివారి ఆడుబిడ్డయైనట్లును, వెంకయ్యకు దగ్గరబంధువైనట్లును స్పష్టపడుచుండెఁ గొందఱు తాండ్ర పాపయ్య సోదరి యనియుఁ, గొందఱు ధర్మారాయని సోదరియనియుఁ దప్పువ్రాతలు వ్రాయ సాహసించిరి. మఱియుఁ గళింకోటవారని జెప్పఁబడుచున్న చిత్రాడ చెలికానివారి వంశవృక్షముఁ (సత్యనారాయణమూర్తి గారివద్ద నున్నది) దిలకించినను కళింకోటలోనుండినవారి గురువులగు మాడభూషివారివద్ద నున్న వంశవృక్షముఁ జూచినను అందు వెంకయ్య రామారాయనింగార్లు అన్నదమ్ములుగాను మల్లమ్మ జగ్గమాంబలు రామారాయని పుత్రికలుగాను గానఁబడుచున్నది. ప్రస్తుతము బొబ్బిలిలో వసించియున్న చెలికానివారును, చిత్రాడవారును దగ్గఱజ్ఞాతులై కాళింకోటవారే యైయున్నారు.

నూజవీటి ప్రభువగు శ్రీరాజా శోభనాద్రిఅప్పారావుగారి సంస్థానపండితవరేణ్యుండగు శ్రీమాడభూషి నృసింహాచార్యులుగారివల్ల నీలాపనిందానివారణంబను ప్రబంధంబును బడసి వన్నెకెక్కిన లేటు లచ్చారావుగారి అన్నగారైన చెలికాని వేంకటనారాయణింగారిని పీఠికాపురసంస్థానవిద్వత్కవీశ్వరులైన దేవులపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రులు రు గ్రంథపీఠికయందు గీ॥ దనరుచుండెను .....పద్మనాయకకులప్ర । ధాన చెలిని రామరా ♦ ట్తనయ ధర్మ । రాయనృపనుత వేంకట ♦ రాయ నాఖ్య॥ వ॥ మఱియు నితర సురుచిర శరాసన కరంభిత నిరంతర నిశిత శరపరంపర పరిమార్జితాఖర్వ గర్వాంధ పరిపంథి నికర నిర్భిన్న నీరేజినీనాథ బింబద్యుతిప్రసన్నోద్దాను సాముద్ర్య ధామ స్ఫురద్భూమ ధామాభిరాముండును, హృద్యానవద్య స్నిగ్ధ స్త్రైణ వ్యక్తి ప్రయాతోషిత శేష జనస్తోముండును, సకల సకల జనవినుత సుకృత సుకృతినికర నిదాన దానజల జలధిజాత శీతాంశుమూర్తి భవత్కీర్తి పాళీ పరిస్ఫుర దనంత కాంతి సంతాన దురంత దిగంతరాళుండును, నరాహోవీర వార వారణ సాధన సాధనాది నిఖిల నిస్తుల క్రియక్రమ విద్యావిశాలుండును, నుదారాదార్య గాంభీర్య చాతుర్య సద్ధైర్య శౌర్యస్ఫురద్భ్రాజకారణ్య శీనిర్వాహక ప్రక్రియాధుర్యతా శౌర్య నూనాంఘ్రికైంకర్య తాత్పర్య ముఖ్యాభిలాష ప్రగ్యచర్యా విధాన ప్రధాన సంధా మధుర వచన రచనానుమేయ సరసతా గేయ సుధీవిధేయ లచ్చారాయప్రభూత్తమప్రభ


శ్రీసహోదరవిరాజమానుండును, ప్రచురతరపరాక్రమ క్రమకుమార మార సుకుమార సోమాంగ మండలీభానుండును, సాత్మీయభాగినేయామేయ రేచర్లగోత్రోపరిస్ఫార పారావారతారాధినాథ విద్వన్మణిస్తోత్రపాత్రచారిత్ర సనాథకుమార మహీపతిరాయగోత్రా కళత్రపుత్రవిశాల దిశాకాండ హిండమానాఖండ డిండీర పుండరీకాఖండల వేదండ కోదండ శోభామండన యశోమండలోద్దండ చండప్రతాపాటోపవిధాన ముధాకృత సుధాకర సూర్య సూర్యరాయ విశ్వంభరావర వరిష్ఠ గరిష్ఠతర సంగీత సంగీత సాహిత్య సాహిత్యకవిత్వ తత్త్వవిజ్ఞాన ప్రజ్ఞానపద్య వైశారద్యాశేషాంధ్రయవనహూణాది భాషావిశేషవికస్వరవినిర్మలాగణిత సుగుణమణిగణధర్మ ధర్మరాయ నరవరాగ్రేసర సతత సంలబ్ధ సమధికసత్కార సహితుండును, సకల సుకవిజనవతంస సహితుండును, సర్వ సర్వంసహాభాగభాగక్షీణ లక్ష్మీకటాక్ష వీక్షణపాత్ర పద్మనాయక గోత్ర విఖ్యాత సమాఖ్యాసముజ్జ్వల చెలికానికుల నలినీవనీలోక బాంధవుండును, సమస్త సామంత రాజన్యమూర్ధన్యముఖ్యబాంధవుండును, నిరంతరప్రాచుర్య స్థైర్యగుణమణీతృణీకృత మందరుండగు శ్రీమద్వేంకటరాయ వసుంధరా పురందరుం డొకానొక సమయంబున||" అని జమీందారుఁడుగను ప్రభుసమానునిగను పేర్కొనినారు.

ఇంక జగ్గమాంబ నీలాద్రిరాయని భార్యయైనట్లు పీఠికాపురసంస్థానచరిత్ర యందు "నీలాద్రిరాయఁడును బొబ్బిలియుద్ధమునందు వీరస్వర్గము నలంకరించిన రంగారావును తోడియల్లురు." అని చెప్పఁబడుచుండుటయు, మఱియు మల్లమ్మాదేవి మరణించినపుడు నామెబిడ్డను సంరక్షించుటకు జగ్గమాంబకడకు బంపుటంబట్టియు, అప్పుడు నీలాద్రిరాయఁడు పిఠాపురపురాజుగా నుండుటంబట్టియు వీరిరువురు నప్పచెల్లెండ్రయియుండినట్లు స్థిరపడుచుండె. నీలాద్రిరాజు కాలధర్మమందినప్పు డాయనతోఁగూడ శ్రీజగ్గమాంబ మరణించెనని చెప్పెదురు. నీలాద్రిరాజు యీ పతివ్రతాతిలకంబుపేర భీమవరసమీపంబున నొక పేట కట్టించియుండిరి. అది యిప్పటికిని సుప్రసిద్ధంబుగ నామె పేరున వెలసియున్నది. ఈనారీమణులు యీపతివ్రతాతిలకంబు లిరువురు బంగరుకు వన్నె తెచ్చినటుల తమభర్తలకుఁ గీర్తి తెచ్చుటయేగాక పద్మనాయకవంశంబునకును భారతభూమికిని యాచంద్రార్కమైన కీర్తిని గడించి పరమపదవి కేగిరి. ఈపవిత్రపతివ్రతాచారిత్రమణులకాకరంబగు చెలికానివంశంబు పరమపవిత్రంబై దనరుచున్నయది. ఆనాఁటి పట్టభద్రులేగాక యిప్పటి బొబ్బిలి వేంకటగిరి సంస్థానాదిప్రభువులుకూడ వీరి యింట యాఁడుబిడ్డలను యుద్వాహంబై సత్సంతానాద్యైశ్వర్యాభివృద్ధులం గాంచుచు విఖ్యాతియశస్కులై సౌఖ్యసంపదలఁ గాంచుచున్నారు.

చదువరులారా! నేనేమో యింతవఱకు వ్రాసితినని తలంచకుఁడు. భారతమాతకు ముఖ్యాలంకారభూతులైన యిట్టి సత్కులపతివ్రతలను గుఱించి యిట్టి వీరవనితాశిఖామణుల గుఱించి పుట్టినింటికి మెట్టినింటికేగాక దేశమునకుఁగూడఁ గీర్తిఁదెచ్చిన వీ దివ్యచారిత్రముల గుఱించి యెంతముచ్చటించినను వ్రాసినను తనివిదీరదుగదా! ఇట్టి వీరమాతలే పాశ్చాత్యాదిదేశములం దుద్భవించిన, దేశమునకై ప్రాణంబులర్పించిన యేసుక్రీస్తువలె యేదివ్యమంగళవిగ్రహంబుగనో ముక్తినొసంగు యేదేవతాస్వరూపిణులెనో చిత్రఫలకంబులుగా నిర్మించి యింటింట నలంకరించి గ్రంథస్థంబులఁ గావించి పూజింపకుందురా? ఇట్టి మానినీమణుల దివ్యచరిత్రములఁ గ్రోలుటంజేసి యాత్మగౌరవాదిదివ్యశక్తు లావేశించి దేశంబు దాస్యపాపవిముక్తులం బడసి సౌఖ్యసంపదనంది కృతార్థతఁగాంచునని గ్రహించెదరుగాక. ఇట్లే శ్రీ గాను, చెలికాని వంశద్వయంబునను సర్వదా అన్యోన్యమైత్రిని వెలయించుచు, వైరిహరణం బొనర్పఁజేయుచు భగవంతుఁడాయురారోగ్యైశ్వర్యాభివృద్ధు లొసంగి రక్షించుఁగాక యని గోరుచు విరమించుచున్నవాఁడ.

దుమ్ముగూడెము,
భద్రాచలముతాలూకా.

ఇట్లు,
సోమరాజు రామానుజరావు.



శ్రీరస్తు.

దోమాత యుద్ధము.

౧వ ప్రకరణము.

—:-(0)-:—

రాణామనసు తంత్రము.

"సీ. పీఠికాపుర సౌధ * వీరసంస్థాన వి
చ్ఛేద కాపఖ్యాతిఁ * జెందినాఁడు
నిర్మలమతియైన * నీలాద్రిరాయని
దారుణవధనాత్ముఁ * దలఁచినాఁడు
వీరపుత్రుండు కు * మారరాయని వేరఁ
దానె రాజ్యమునేలఁ * దలఁచినాఁడు
వరరావువంశ పవి * త్రా నాశకుండయి
ఘనులపైఁ దాఁ గత్తిఁ * గట్టినాఁడు

గీ. తనివఱెను చింతపట్లవం * శంబునందు
నెట్టి దుర్ముహూర్తమున జ * నించినాఁడొ
దురితమే యుగ్రబాలుగాఁ * బెఱిఁగినాఁడు
కలుషవిషహృదయుండు గం * గాధరుండు."

(కుమారవిజయము.)

బొబ్బిలియుద్ధమున వీరపత్నియు రంగారాయని సతీతిలకమును నగు మల్లమాంబ చిఱుతవాఁడును రావువంశాంకురమును నగు తన కుమారుని చినరంగరావును (వేంకటరావును) సామర్లకోటలోనున్న తన చెలియలు జగ్గాంబ కడకు దాసీలక్ష్మిని తోడుగా నొసంగి విప్రబాలక వేషమునఁ బంపిన వృత్తాంతము సర్వజన విదితమయినదే.

జన్నమాంబ భర్తయగు పిఠాపురసంస్థానాధిపతి నీలాద్రిరాయుడు. నీలాద్రిరాయుడు బొబ్బిలి రంగారాయునికి తోడియల్లుడు. అప్పటికి పిఠాపురసంస్థానాధీశ్వరులు సామర్లకోటయందే యుండుచుండిరి. నీలాద్రిరాయుడు తన యన్నకుమారుడగు కుమారరాయులకై నేతాను సంస్థానమును బాలించుచుండెను. పిఠాపురసంస్థాన మనిన సందడునుఁ బ్రీతిగా నుండెను. కాని కావటికుండలవలె నన్ని సుఖదుఃఖముల నెవ్వడును నాపఁజాలఁడు. నీలాద్రిరాయుడు తాగుచు పాము నోటిలో పాలుపోసి పెంచుచుండెను. కాని యూపాముఁడని కష్టమునకి యుంపించుకొనఁ జాలకపోయెను. ఆవిషసర్పము చింతపల్లి గంగాధరుఁడను నొక యమాత్యుఁడే.

గంగాధరుఁడు తీక్ష్ణమయిన బుద్ధిఁ గలవాఁడు. ఆతని యూహాలెన్నడును వ్యర్థములయి యుండలేదు. ఆతఁడు వేయికన్నులతో స్వవిషయములం గని పెట్టుచుండును. సంస్థానమునంతను దనచేతిక్రిందనొక బొంగరమునువలె త్రిప్పుకొనవలయునని యాతనిపరిపూర్ణాశయమైయుండెను. ఆతని చిత్తవృత్తి యొకరికి కనఁగి యుండునదికాదు. గంగాధరుఁడు వ్యాత్తుగా—నొక్క—మాఱు పిఠాపురాధీశ్వరుఁడగు నీలాద్రిరాయుని మ్రింగివైచి రాజ్యము నాక్రమించుకొనవలయునని యోంచియుండెను.

కాని, యాతనికి సరియగు నదను లభింపదయ్యెను. రాజ్యమున ననేక పితానిపీను లుండిరి. నీలాద్రిరాయుని కంటికి ఱెప్పవలె సంరక్షించుచుండిన వెల్మవీరులు కత్తులు నోఱలలో నుంపక సిద్ధముగా నుండిరి. వీని నన్నిటిని దలపోసి గంగాధరుఁడు బహిరంగముగా యుద్ధమును బ్రకటింప సాహసింపఁ జాలకపోయెను. ఇంతేకాక గంగాధరుఁడు రాజసంస్థానమున మంత్రియై యుండెను. ఆతఁ డేమాత్రము తనదురభిప్రాయమును వెలికిఁ దేర్చినను సంస్థానమునం దడుగు పెట్టుటకు వీలు లేకుండఁ బోవును. అట్టిసందర్భమున గంగాధరుఁ డెంతో జాగరూకతతో మెలంగఁ దొడఁగెను. ఎవరు సోఫవారు లెంతో మెలకువ గలిగినవా రయి యుండిరి.

గంగాధరుఁడు సర్వవిషయములం దన్నై నుంచుకొనకుండ యుక్తియుక్తమగు నొక విచిత్రమార్గము నవలంబించెను. నీలాద్రిరాయఁడు చిరంజీవియగు కుమారరాయుల పక్షమున రాజ్యము చేయుచుండెనని యిదివఱకే చెప్పియుంటిమి. అతఁడు రాజమాతను మంచిఁజేసికొని యిచ్చకములనొడి ప్రేమతో మంతనములను ప్రారంభించెను.

రాజమాత యమాయకురాలు. రాజ్యము తన కుమారునకు రావలయునను సంగతి యొక్కటే తానావృద్ధగాలి హృదయమున గాఢముగా నాటి యుండెను. జనకవిహీనుఁడగు నా యొక్క కుమారుని నామె తన ప్రాణమునకన్న నధికముగాఁ జూచుకొనఁ జొచ్చెను. ఆమె తన కుమారుని యభ్యుదయము నభిలషించు విషయముల నన్నిటిని శ్రద్ధతో నాచరించుచుండెను.


గంగాధరుఁడు రాజమాతయొక్క రవణాన్వగాదికి సోదరుఁడగును. చనిపోయిన మాధవరాయఁడు జీవించి యుండినప్పుడు గంగాధరుఁడు స్వతంత్రకారియయి యుండెను. అప్పుడతఁడు చేయు చెప్పిన దానిని రాజగు మాధవరాయఁడు సమ్మతించెను. ఇప్పుడు నీలాద్రి రాజుగా నున్నాఁడు. నీలాద్రి రాజ్యమునకు వచ్చిన తరువాత గంగాధరునకును, నీలాద్రికిని సరిపడుట లేదు. అతని స్వాతంత్ర్యమునకుఁ బ్రతిబంధములగు నాటంకము లనేకములు గాన్పింపఁ దొడఁగెను. అతని మేనల్లుఁడగు కుమారరాయలను నామాంతరముగల పెదమహీపతి యను బాలుని పక్షమును తా నవలంబించినట్లు గంగాధరుఁడు నటింపఁ దొడఁగెను.

అతఁడు తన సోదరియగు రమణాబాయితోడ మంతనము లొనరించి—తుదకొక మహోపాయ మాచరించి గోప్యముగానయినను, నీలాద్రిని రాజ్యసర్వస్వభ్రష్టునిగాఁ నొనరించి పెదమహీపతి పక్షమునఁ దాను ప్రధానాధిపతి కావలయునని సంకల్పించెను. ఈవిధముగా—సంకల్పించి చింతపట్టు గంగాధరరాయఁడు ద్రోహమనెడు మహావృక్షమునకు బీజములను నాటి—దోహదము లొనరించుచుండెను.

౨ వ ప్రకరణము.

వంశవృక్షము.

పాఠకులు మన చరిత్రముం దెలిసికొనుటకుం బూర్వము రావు వంశక్రమముం దెలిసికొను టత్యం తావసరమగుటవలన నీక్రింద వారి వంశవృక్షముం బొందుపఱచుచున్నాము.



* మన కథాకాలమునకు గతించిన మాధవరాయుఁడు.

‡ మన కథాకాలమునఁ జిత్తకాష్ఠాగారనిర్బంధితులయియున్న నీలాద్రిరాయుఁడు

† మన కథాకాలమునఁ [illegible] రాయుని [illegible] పెదమంత్రి [illegible]

అప్పుడు—నీలాద్రిరాయనిం బరిమార్పం దగిన సైన్యముతోఁ గదలి రావలయునని గంగాధరుఁడు తన పరివారములను విజయనగరము, సాలూరు, జయపురము రాజులకడకుం బంపి యిట్లు వార్తలనంపెను.

సీ. నిమిసంబు తడయక ౹ నిఖిల సైన్యములతో
పీఠికాపురసీమ ౹ విడియవలయు
నీలాద్రిరాయఁడు ౹ నీతి బాహ్యుఁడంచు
జెప్పి పన్నులు వసూల్ ౹ జేయవలయు
* వేంకటపతిని భా ౹ సిత సింహాసనాగ్ర
తలమున వేగమే ౹ నిలుపవలయు
సరిపత్రాకినుల నా ౹ మావశేషంబుగ
సల్పి విజేతృత్వ ౹ నిలుపవలయు
గీ. విజయనగర సాలూర్జయ ౹ వీరభటులె
కలరటన్న విశ్వాసంబు ౹ నిలుపవలయు
సామగరిడీలలోఁ దేరి ౹ జయముఁ గన్న
ధీరులనుఁ గొని శీఘ్రమే ౹ తెంచవలయు (సంగ్రామవిజయము.)

రమణమ్మగారు స్వాభిమానముగల వీరాంగన. ఆమెకు తన భర్త మరణానంతరమున నీలాద్రిరాయఁడు రాజ్యమునకు వచ్చుట కంటకముగా నుండెను. ఆమె తన సోదరుఁడగు గంగాధరునిఁ జూచి—

"తమ్ముఁడా! మీ బావగారు గతించిరి. పీఠికాపుర వైభవమంతయును నాయనతోడనే గతించినది. నీ మేనల్లుం డొక్కఁడుం డిప్పుడు దిక్కులేనివాఁడయి యున్నాఁడు. తండ్రిలేని పెదమహీపతిని సుస్థిరముగా రాజ్యమున నిలుపఁగల భారము నీది. నే నాఁడుదానను. అంతఃపురమునుండి బయటకు వచ్చుట యన నేమో యెఱుంగనిదానను. నీ సోదరికి వచ్చిన యీకష్టమును దీర్పవలయును.

* [illegible]

బొబ్బిలి యుద్ధము మొన్న మొన్ననే గడచినది. సాహసికులగు వాన వెలమ వారనేకులు భూశయన మలంకరించిరి. మఱల స్వవంశీకుల రక్తపాతముగాని, వినాశనమునుగాని, నేను చూచి సహింపజాలను. గంగాధరా? ఏవిధముచేతఁగాని, నీలాద్రి యధికారమును దొలఁగించవలయును. నీవతిచతురుఁడవని నేనెఱుంగుదును. పాపయ్య విజయరాముని హత్యనూర్చుటను నీవు మఱచి యుండవు." అని పల్కెను.

ఆమాటలు విని గంగాధరుఁడు ప్రచండస్వరూపముం దాల్చి తన హృదయమున నిట్లని తలంచెను.

"ఈ మాటల నాడుటవలన నీమె యభిప్రాయ మేమయి యుండును. తాండ్ర పాపయ్య యొనరించిన భయంకరకృత్యమే యొనరించి, తన హృదయశాంతిం గూర్పవలయుననియా?... సరి. ఇంతమాత్రపుమాట చాలును. నీలాద్రి సంహారముం జూచెదను పిఠాపురము చేజిక్కినది; సందేహము లేదు. కాని, మాయక్క రసజ్ఞురాలు వెఱ్ఱిది. కుమారుఁడు కుమారుఁడని పల్కుచుండును. ఈ పిఠాపుర సంస్థానమును — చిన్నవాఁడగు మహీపతి యేమి పాలింపఁగలఁడు — పిఠాపురముం బాలించుటకు గంగాధరుఁడే తగినవాఁడు."

గంగాధరుఁ డిట్లూహించి యావెంటనే తనసోదరి కభయమిచ్చె.—

"అక్కా విచారింపకు. నలుఁబది దినములలో పిఠాపురము మనకుఁ జిక్కు ప్రయత్నముం జేసితిని." అనియెను.

గంగాధరుని గూఢచారులా రాజుల కడకేఁగి, సర్వమును సవిస్తరముగా నెఱిఁగించిరి. పిఠాపురాధీశ్వరులనిన నేవగించుకొను విజయనగరము, సాలూరు, జయపురాధీశ్వరులు సర్వసన్నాహముం గావించుకొనిరి. వారందఱునుఁ గలసికొని పిఠాపుర సీమలో నీ పెదమహీపతి పక్షమున జమాబందీ యొనరించి పన్నులు వసూలు చేయవలయునని యూహించి కొలఁదిదినములలోననే—విజయనగరము, సాలూరు,

విజయపురము సైన్యములు కలసి 10000 సంఖ్య గలిగినవయ్యెననియును, విజయమునకే సంశయము నుండఁబోవదనియును, తన్ను సిద్ధముగా నుండవలసినదనియు గంగాధరునకు జాబులు వచ్చిచేరెను. గంగాధరుని హృదయ మప్పుడు ప్రశాంత మాయెను.

ఈవిషయము లేవియుఁ బెదమహీపతికిఁ దెలియుటలేదు. ఆతఁ డింకను రాజకార్యములు నెఱుంగని వాఁడు. ఆతనికి నీలాద్రి యనినఁ గోపిష్ఠ మేమియును లేదు. ఆతఁడు తనకుఁ బిత్రువ్యుఁడగుఁ బినతండ్రి యను గౌరవ మునుంచెను. నీలాద్రియు నాతని బిడ్డతోడనే చూచు చుండెను. అనేకమారులు పెదమహీపతినిఁ జూచి జననియగు రమణా మాంబ—"నాయనా! నీలాద్రిచేతిలోఁబడి నీవు దగ్ధమగుదువేమో కదా!" అనుచుండెను. ఆమాట లాబాలున కిష్టముగా నుండుటలేదు. ఆతఁడు తన తల్లిఁజూచి,—"అమ్మా! పినతండ్రిగారివలన మన కేభయము ను రాదు. కడప భాగములందలి దొరలు మన మాట వినుట లేదనియు, వారి నణఁచి రాజ్యమును సరిగా నుంచుటకు యాలస్యమే కాని లేనిచో నిదివఱకే నాకు పట్టాభిషేకమయి యుండుననియును, దానిని స్థిరపఱచి నాకే పట్టము గట్టెదననియు పినతండ్రిగారు చెప్పుచున్నారు. వారువీరు చెప్పిన మాటలను విని మనమును నట్లనుట మంచిదికాదు. పినతండ్రి నాపై నీఁగ నయినను వ్రాలనిచ్చుట లేదు." అని ప్రత్యుత్తర మిచ్చెను.

ఆమాటలకు తల్లి పెదవి కఱచుకొనియెను. ఆమె యాబాలుని యమాయికత్వమునకు విచారపడుచు—

"నాయనా!—ఇది యేమివెఱ్ఱి? నాల్కపైఁ దేనెంజూచి మన స్సులోని విషమును గ్రహింపఁ జాలకపోయితివి. మనుష్యాకారముం దాల్చి నీకు పినతండ్రియయి వచ్చిన శార్దూలము నిన్ను మ్రింగునని తెలిసికొనలేకపోయితివి. తండ్రీ! నీ యట్టియమాయికుని నే నేమనఁ

జూడ లేదు. ఏమి చేయుదును." అని కంట నీరు బెట్టుకొనియెను.

తల్లి విచారముం జూచి యీమె యభిప్రాయేతరముగా వచించిన నామె యెట్లు దుఃఖించునో యని పెదమహీపతి యెటుపల్కుటకును వశముగాక తల్లడిల్లఁ దొడంగెను.

గంగాధరుని రహస్య ప్రయత్నమంతయు నెట్లో మెల్లమెల్లగా నాచెవి నాచెవింబడి నీలాద్రిరాయనికిఁ దెలిసెను. నీలాద్రియును, నా కార్యమునం దల్లరిచేయక సైన్యసన్నాహముం దాను నయితము రహస్యముగా నొనరింప నూహించెను.

గంగాధరుఁడు రాజ్యములను నయితము గుటుకున్న మ్రింగఁగలవాఁడనియును, ఆతనికి ధైర్యము, శౌర్యము నంతగా లేకున్నను తీక్ష్ణమగు మనోబలము నాలోచనాశక్తియుఁ గలవని నీలాద్రిరాయనికిఁ బరిపూర్ణ విశ్వాసముండెను.

అయినను నాతనికి నయితము తోడువచ్చువారును, రణమున నిలచి పోరఁగల మహావీరులును లేక పోవలేదు. నీలాద్రి రాజాదినమే— పెద్దాపురాధీశ్వరున కొక లేఖను—మొలవరము వారికొక లేఖను సహాయముగా రమ్మని వ్రాసెను. పెనుమర్తిలోన కోటగిరి చినవేంకయ్య పెదవేంకయ్యగార్లను వీరు లుండిరి. వారికి నీలాద్రియనినఁ బ్రాణము. ఈ సందర్భమున నీలాద్రి వారిపేరిట నొక యుత్తరము వ్రాసెను. పిఠాపురము నందున్న వెలిపాలెపు దొరలకును నీలాద్రి రాజుత్తరములను వ్రాసెను.

వీరుగాక —మన కథలోని శౌర్యజ్యోతులగు నిరువురు భయంకర వ్యక్తులుండిరి. వారు పాపయ్య, సూరయ్య యను పేరుగల సోదరులు పాపయ్య సూరయ్యగార్ల నెఱుంగని వారప్పటి త్రిలింగదేశమునందెవ్వరును లేరు. వారు భయంకర స్వరూపులు; గంభీరస్వభావులు— భీమబల సమన్వితులు—అట్టి యన్నదమ్ము లిరువురును, పిఠాపురాధి

నాథుఁడగు నీలాద్రిరాయనికి నమ్మిన బంట్లయి యుండిరి. వారెల్లప్పుడును పిఠాపుర సంస్థానముం గనిపెట్టుకొని యుండిరి.

పాపయ్య సూరయ్యగార్ల నివాసము పిఠాపురమునకు రెండు మైళ్ల దూరమునందున్న చిత్రాడ. అయినను వారు తరుచు చిత్రాడ యందుండక సామర్లకోటయందు రాజాస్థానమునందుంటుండిరి. వారలకీవార్త యేమాత్రము తెలిసినను గంగాధరు నొక్క చఱపున నంతము నొందించి యుందురు. ఈ వార్తను గంగాధరుఁడు నయితమెఱుంగును. అయినను వారప్పుడు సామర్లకోటలో నుండకపోవుటయే యీ ఘోరకార్యమును గంగాధరుఁడు తలపెట్టుట కవకాశము నొసఁగినది.

---

౩ వ ప్రకరణము.

—:-(o)-:—

వెలమ వీరులగు పాపయ్య సూరయ్యగార్లు.

వెలమ వీరులగు పాపయ్య సూరయ్య గార్లప్పుడు పిఠాపురపు సంస్థానపు శిస్తులను వసూలు చేయుచుండిరి. వారు సర్పవరప్రాంతమున నొకచోట విడిసి శిస్తులను వసూలు చేయుచుండగా—నొక నాటి రాత్రి పాపయ్యగారి కొక పీడాకరమగు దుస్స్వప్నము గలిగెను. అందు భయంకరమైన నెత్తురువాన కురిసినట్లును, మేఘమధ్యమునుండి నిశితబాణపరంపరలును, వానితోఁగూడ మనుష్య శిరములును, నేలరాలినట్లును, తాను రాలుచున్న శిరస్సుల నన్నిటిని నేరుకొని యశ్వారూఢుఁడయి యాకాశమున కెగసిపోయినట్లునుఁ గాన్పించెను. అర్ధరాత్రమున దుస్స్వప్నభయపీడితుఁడయి పాపయ్యగారు నిద్రనుండి తత్తరపడి లేచెను. ఆయనకు తరువాత నిద్దురపట్టలేదు. శ్రీరామనామ స్మరణముం గావించుకొని, కరపాద ప్రక్షాళనానంతరమున, పాపయ్యగారు, తన సోదరుఁడగు సూరయ్యగారి శయ్యకడకువచ్చెను. సూరయ్యగారిని పాపయ్యగారు లేపకముందే నిద్దురలో నులికిపడి సూరయ్యగారు

లేచెను. దగ్గఱనున్న పాపయ్యగారప్పుడు సోదరునిఁ జూచి—"ఇట్లు
లికి పడితివేమి?" అని యడిగెను. సూరయ్యగారు పాపయ్యగారినిఁ జూచి-

"ఒక దుస్స్వప్నముం గాంచి భయపడితిని. ఏమని చెప్పుదును?
ఆ స్వప్న మెంతో భయంకరమయినది. అంగారక రుధిరవర్షము కురిసి
నది. బాణములును మనుష్యుల శిరస్సులును నేకమై మేఘములనుండి
సంచితధారగ భూమిపైఁ బడినవి. నేను క్రిందపడిన శిరస్సుల నన్నిఁటి
నెత్తుకొని యాకాశమున కెగసి పోయితిని." అని చెప్పెను.

ఆమాటలు వినినప్పుడు పాపయ్యగారికి నపరిమితమగు నాశ్చర్య
ము కలిగెను. ఏమనిన, నిఱువుర కొకేదినమున నొకటే విధమగు స్వ
ప్నము గల్గుట—మనశ్చాంచల్యము వలనఁగాని, స్వభావముచేతఁగాని,
మఱి యే యితర కారణము చేతఁగాని యయి యుండదు. తప్పక నం
దేదో నిజముండియే తీరవలయును. తా నేవృత్తాంతమును చెప్పుటకేఁ
గి యుండెనో దానినే పూసగ్రుచ్చినట్లు తనకన్న ముందె మఱి వాఁడు
చెప్పుటకన్న నాశ్చర్యమేమున్నది. పాపయ్యగారప్పుడు చిఱునవ్వునవ్వి-

"సూరయ్యా! ఇది మహా విచిత్రమని తోఁచుచున్నది. ఏమనిన,
నేను సరిగా నిదే స్వప్నముంగని నీతో చెప్పుటకు వచ్చితిని. నీవును
సరిగా నదే కలఁగంటివి. ఇదేమయి యుండవచ్చును?—రాజ్యమున
కేయపాయమును రాదుగదా!—నీలాద్రిగాయని కెవ్వరును నెగ్గుఁ ద
లంపరుగదా! చిరంజీవియగు పెదమహీపతిపై నేదురాత్ములైనఁ గుట్ర
చేయరుగదా!" అని పలికెను.

భయమనిన నెట్టిదో యెఱుఁగని యావీరులకు నయిత మాస్వ
ప్నము గుండెల కదరుపాటునుఁ గలిగించెను. వారేదో యరిష్టము రానై
యున్నదని భావిస్థితులను గుర్తెఱింగిరి. కొంత సేపాలోచించిన పిదప,
పాపయ్యగారు, తాండ్రపాపయ్యవలె మీసముందువ్వి దండఁజఱచి-

"సూరయ్యా! భయపడకు—తాండ్ర పాపయ్య పేరునను కొం

డము వాఁచి యుండును. తిరిగి జ్ఞప్తికిఁ దెచ్చుట కీపాపయ్య చాలియున్నాఁడు. చేతు లనేక దినములనుండియు పోటులేక తీటఁబట్టియున్నవి. వాని కిప్పుడు కొంత బాధానివృత్తి యగునని తోచుచున్నది. మనము నేర్చిన సాముగరిడీల నింకెప్పుడు లోకమునకుఁ జూపఁగలము? రానిమ్ము—ప్రళయము వచ్చినను మంచిదే?" అని వచించెను సూరయ్యగారును ధైర్యముతోడనే మాటలాడిరి. కాని, దుర్నిమిత్తములం దలఁచుకొని విజయమున సంశయము నందఁ జొచ్చిరి. వారి వామభుజలోచనంబులు సపరళముగా నదరఁ దొడంగెను.

ఆ రాత్రియే—వారింక మనుష్యునిఁ బిలచి—

"మీరందఱును క్షేమమా!—మీరును పెదమహీపతియు నిరామయులుగా నుందురని తలంతుము. రాజ్యము నందేమియు కలతలు లేక శాంతముగా నున్న విషయమును వేగముగా సర్పవరమునకు వ్రాయుంపుడు." అని వ్రాసియిచ్చి నీలాద్రిరాయుని కడకుఁ బంపిరి.

మనుష్యుఁడు సరిగా సామర్లకోట కేఁగి యామఱునాఁడే ప్రత్యుత్తరముం గొనివచ్చెను. అందిట్లున్నది.

"చిరంజీవి పాపయ్య సూరయ్యగార్లకు—

మీతోడ మాటాడవలసిన యత్యావసర కార్యములున్నవి. ఏకార్య మెట్లున్నను మీరు వేగముగా వచ్చి నన్నుఁ గలసికొనవలయును.

శ్రీ రాజా రావు నీలాద్రిరాయణింగారు."

ఆయుత్తరముం జూచిన తరువాత పాపయ్య సూరయ్యగార్ల నవ్వ్రకము స్థిరమయ్యెను. వారేదియో దుర్వార్త వింటిమని భయముతో—నా మఱుదినమే సర్పవరమునువదలి సామర్లకోటకు వచ్చి చేరిరి.

పాపయ్య సూరయ్యగార్లు వచ్చిన వార్తను విని గంగాధరుఁడు, సామర్లకోటను వదలి మెల్లమెల్లగా పిఠాపురముం జేరెను. తరువాత పాపయ్య సూరయ్యగార్లు సామర్లకోట కేఁగిరి.

రహ ప్రకరణము.

పాపయ్య సూరయ్యాగ్ర సంకల్పములు.

పాపయ్యను, సూరయ్యనుఁ జూచి నీలాద్రిరావు కూర్చుండుమని సంజ్ఞ చేసెను. వారు సావధానులయి తమ స్వప్న వృత్తాంతముల నన్నిటిని శాంతముగా విశదపఱచి—

"మహాప్రభూ! స్థితిగతుల నన్నిటిని బాగుగఁ బరిశీలించి చూడఁగా నిప్పుడేరో యొక భయంకర సమరము సమాసన్నమగునని తోఁచుచున్నది. సమరమునకు మేము భీతిల్లుట లేదు.—కాని, కొంచెముగా మన పక్షము నందపజయశంక గలిగి యున్నది.—ఇంతే కాక,

గీ. కష్టములు వచ్చునప్పుడె కారణముగ
దుర్నిమిత్తంబు లవి దోఁచుచుండు
ప్రాజ్ఞుఁడగువాఁడు తన భావి ఫలముగాఁగ
దాని నెఱుఁగఁగవలయుఁ గృతంబుగాఁగ" (సమాగానిజయము.)

అని పలికిరి. నీలాద్రిరాయఁడునుఁ గొంతవొక తడవాలోచించి,—

"అవును. మీరు చెప్పినవి నిక్కము; అయినను రాజ్యతంత్రజ్ఞుల పద్ధతి నిప్పుడొనరింపఁ దగిన యత్యవసర కార్యమేదో దానిని గాంపుఁడు." అనియెను.

పాపయ్య రాజుంజూచి—"మహారాజా? మమ్ముత్తఱిం బిలువఁబంపిన కార్యమేమి? ఇప్పుడేమి వచ్చినది?" అని యడిగెను.

నీలా—పాపయ్యా! ఇటు చూడుము; రాజ్యమునకు శనివలె గంగాధరుఁడు దాపరించినాఁడు. ఏవిధముచేత నీదుర్భరమగు సమస్యను భేదింపవలయునో యాలోచింపుడు. మహీపతిని దాను రాజ్యమునందుంచి నన్నుఁ దొలగించు ప్రయత్నములో నున్నవాఁడని తెలిసినది. నేను క్రమముగా రాజ్యము నాక్రమించుకొని దుష్టువానిం జంపింపఁ బ్రయ

త్నించుచున్నాననియు నిది యక్రమమయిన కార్యమనియు వారితో పేరితో ననుచున్నవాఁడట!—

అని నీలాద్రిరాయుఁడు తాను వినిన సర్వవృత్తాంతములను వారి కెఱిఁగించెను. ఆమాటలను వినునప్పటికి పాపయ్య సూరయ్యల ప్రకృతి నిమునములో మాఱిపోయెను. సూరయ్య యతిభీషణాకృతిం దాల్చి,—

“మహారాజా! మీ కింత వంతనొంది యట్టహాసముగాఁ జెప్పుచుంటిరేమి? సూరయ్య పేరువిన్నతోడనే గడగడ వణఁకి వంటయింట దాగుచు వచ్చిన పిఱికిపందయగు గంగాధరుఁడే కాదా వీఁడు చింతపల్లివారి వంశమునఁ జెఱుపఁ బుట్టినాఁడు. వీని నఱకాల మట్టగించు టెంతపని! వదలుఁడు గంగాధరు నొక్కని వధించితినేని భూమియెల్ల నిష్కంటక మగును.”

అని పలికెను. కాని, పాపయ్యకుఁ గ్రోధము కలుగలేదు. ఆయన కిసకి నవ్వి యిట్లనియెను—

“దేవా! మనకు సంభవించిన మహాకష్టమిదియేనా!—నేనిట్లని తలంచి యుండలేదు. ఏదో మహాత్కార్యమనుకొంటిని. నల్లిని నలిపినట్లు నలిపివేయఁదగిన గంగాధరునితో యుద్ధ మొనరించినచో మనకవమానముగాదా మహారాజా! ఇదియేమి ప్రళయమువచ్చినది! వాని మొగముపాడు మనల నేమి చేయఁగలఁడని తమరు భీతిల్లెదరు?..... అన్నగారగు మాధవరాయనింగారు జీవించియున్నప్పుడే వారితో నేననేకమాఱులు—“బాబూ! గంగాధరుఁడు రావువంశ మహావృక్షమునకు వేఱుపురుగు” అనుచుండెడివాఁడను. కాని, యీ వేఱుపురుగును నశింపఁజేయు టెంతటిపని?” అని పలికెను.


నీలాద్రిరాయఁ డదివిని “అవును. నీవు వచించినది నిక్కమే—అయినను మన జాగ్రత్తకొఱకు నేను మైలవరమువారికిని, పెద్దాపురమువారికిని, కోటగిరి వేంకయ్యగార్లకును, వెలిపాలెపుదొరలకును జాబులు

వ్రాసితిని. ఈకిస్తు వసూళ్లలోన వెంటనుండుటకు రెండువందల బంట్లును, నూర్గురు నౌకర్లును, యేనువందల యెట్టిగొల్లలును రేపు సహాయముగా వచ్చుచున్నారు. ఈ వేయిమందిని వెంట నుంచుకొనుఁడు. మీరు రేపు బయలుదేరి జమాబందికిఁ బొండు. మన కేభయమును నుండఁగూడదు. అయినను జాగ్రత్తగా నున్నందువలన నష్టము లేదు గదా!" అనియెను.

అది యంతయును పాపయ్య సూరయ్యల కిష్టముగా నుండ లేదు. వారు రాజుంజూచి—"మహారాజా! పిచ్చుక కొఱకు బ్రహ్మాస్త్రమును వెదకుచున్నారు. ఇది యంతయు ననవసరము." అనిపలికిరి. కాని రాజు బలవంతమున నాసైన్యముతోడ జమాబంది కేఁగుట కనుమతించిరి.

తమ రాకవినియే గంగాధరుఁడు పిఠాపురమునకుఁ బారిపోయె నని పాపయ్యగారికిఁ దెలిసెను. ఆరాత్రి పిఠాపురమునకుఁ బోయి తాను స్వయముగా గంగాధరునితోఁ మాటాడి వాని నా దురుద్దేశమునుండి మఱలింప వలయునని తలంచి పాపయ్యగారా రాత్రి పిఠాపురమునకు బయలుదేరెను.

పాపయ్య సూరయ్యగార్ల వంశానుక్రమణిక తెలియుట కీక్రింద వారి వంశవృక్షమును లిఖించుచున్నాము.



§ దోమాడయుద్ధ వీరుఁడగు సూరయ్యగారు.

‡ దోమాడయుద్ధ వీరుఁడగు పాపయ్యగారు.

౫వ ప్రకరణము.

గంగాధరుఁడు విజయ రావునరసయ్యగారు.

గంగాధరునకు పాపయ్య సూరయ్యగార్లనిన గుండెబెదురుగా నుండెను. ఆతఁడు పలుమాఱులు వారిం దలంచుకొనినమే భయము నందుచుండెను. జమాబందీ యొనరించుటకు సర్పవరము నందుండిన పాపయ్య సూరయ్యగార్లను నీలాద్రిరాజుఁడు పిలిపించెనని వినినతోడనే గంగాధరుఁడు భయసంచలితుఁడుగాఁ దొడంగెను. వీరలయకాలతుల్యులగు వారియుద్ధురి నడంచు శౌర్యముఁగల ప్రతివీరులం దన పక్షమునఁ జేర్చుకొనవలయునని సంకల్పించుకొనియెను. ఆతనికి తటాలున నొక వీరుఁడు జ్ఞప్తికి వచ్చెను.

విజయగ్రామమున రావువంశీయుఁడగు నరసయ్యగారను పద్మనాయక వీరాగ్రేసరుఁ డుండెను. ఆయనయుఁ బాపయ్య సూరయ్యగార్లును, నొక్కచోటనే సాముగరిడీలను, శరసంధాన విద్యను నేర్చియుండిరి. అందువలన వారు మువ్వురును సమానమయిన వీరులయి యుండిరి. అందువలన గంగాధరుఁడు నరసయ్యగారికి లేఖ వ్రాసెను. నరసయ్యగారు గంగాధరునిఁ బిఠాపురమునఁ గలసికొనియెను.

రహస్యమందిరమునఁ గూర్చుండి గంగాధరుఁడును, నరసయ్యగారును నిట్లు సంభాషించిరి.

గంగా—నరసయ్యా! నీవు నాకుఁ గడుం గూర్చువాఁడవు. ఇది గాక, కుమార పెదమహీపతి నీకు సహోదరుఁ డగును. ఆబాలకుని సంరక్షణమును నీకవశ్యకర్తవ్యములే కదా! నీలాద్రిచర్యలు భయంకరములుగాఁ బరిణమించుచున్న వృత్తాంతమును నీవు వినియే యుంటివి. నీలాద్రి పాపయ్యను సూరయ్యను మన పైకిఁ బురికొల్పుచున్నాఁడు. ఈస్థితిలోన వీరాగ్రణివగు నీవు నాపక్షమున లేనిచో—నెంతో ప

రాభవమే కాక మాధవరాయని కుమారుఁడగు మహీపతి రాజ్యమునకు రాక దుష్టుఁడగు నీలాద్రి యక్రమముగాఁ బరిపాలించుటనుఁ జూచుచు మనము శక్తిహీనులవలె నుండవలసివచ్చుటయును సంభవించును. ఇంతేకాక,—నొకవేళ మన ప్రాణములకే భీతిగలుగవచ్చును. ఈ యుపద్రవముం గడువఁ బెట్టఁ గలవాఁడవు నీవు దక్క వేరెవ్వరును లేరు. అసమానమగు శక్తియు—యుక్తియుఁ గల్గినవాఁడవు; ధీమంతుఁడవు. కార్యాలోచనశక్తి పరుఁడవు. నిన్నిప్పుడు నేను సహాయమున కర్థించితిని.

నరసయ్యగారామాటకు నిర్లక్ష్యముగా నిట్లనియెను.

నర—నీ కింతటి స్వల్పకార్యమునకు భీతిల్లుదువని నే ననుకొనలేదు. నీవింతటి విశేషవాక్యములం జెప్పవలసిన యవసరము లేదు. పాపయ్య సూరయ్యల పరాక్రమములను నే నెఱుంగనని యా! కంతభీతిఁ గలిగించుకొని చెప్పుచున్నావు. వారల నిగ్రహించుటే పాటికార్యము?—అదిగాక—మహీపతి కార్యమే నాకార్యము గాదా? మాధవరాయఁడు నాకుఁ బితృకల్పుఁడు.

గంగాధరుఁ డామాటలు వినిన యనంతరమున హృదయ పరితృప్తిఁ గలిగెను. అతఁడు నరసయ్య చేయిపట్టుకొని యానందముం జూపుచు,

—"అక్కఱను వచ్చినవాఁడే చుట్టమనఁబడును. పలువురు బంధువు లుండియు సమయమున నుపకరింపరేని లేనివారితో సమానమునవాడు." అని పలికెను.

నరసయ్య గంగాధరునిఁ జూచి,—

గంగాధరా!—నీలాద్రి యన్యాయముగఁ గుమారుని వధించి తాను సింహాసనమునే యాక్రమింపఁ దలంచినచో నెంతటి మహాద్రోహమో తలపోసితివా! నీవు యుక్తమైనపని చేసితివి. బంధుప్రియుఁడవును

మా కొమాఁడవగు నీవు నయిత మాతండ్రి లేనిబాలుని పక్షమునఁ జేరెదవో వాని పరియేమి కావలయును? ఇందు న్యాయపక్ష మవలంబించిన మనకు విజయమే చేకూరఁగలదు. నే నిప్పటికిఁ బని వినియెద.” అని తన బసకుఁ బోయెను.

తరువాత — గంగాధరుఁడు ఱొంటరిగఁ గూర్చుండెను. అప్పటికి సాయం సమయమై యంధకారము దిశల యందావరించి యున్నది. ఆమందిరములోని కెవ్వరును రానీయవలదని చెప్పియుండుటవలన సేవకు లెవ్వరు నచ్చటకువచ్చి దీపమునైనను వెలిగించి యుండలేదు — అప్పటనుండి యొక గవాక్షముద్వారా బయటనుండిన యాప్రదోషకషాయకాంతి సంయుక్తమగు బృహదాకాశము; అప్పుడప్పుడే యందు పొడసూపుచుండిన మినుకుమినుకను తారకాసహస్రము నింకను నచ్చటచ్చట లెక్కకొక్కటొక్కటిగా నపయాడుచుండిన పులుగులును గాన్పించుచుండెను.

గంగాధరుని హృదయము భయంకరముగా నయిపోయినది. ఆతని కేవియో దారుణసంకల్పములును, వికల్పములును నేకకాలమునందే హృదయమునందు ద్భూతములగుచుండఁ బోలును. ఆతని వదన మంధకారమున నయిత మెట్టపడియెను. ఆతఁడు తనలో—

“రండు!—రండు!!—అంధతమను నొంతరోతరుగా వచ్చి గంగాధరుని మాయానమును బంధుఁడు!—ప్రకృతి భయంకరముగా నున్నది. అది క్షుద్బాధను మాన్పుకొనఁ దలఁచి యెవరిని మ్రింగి యెవరిని విడువనున్నదో యెవ్వరి కెఱుక?......వెఱ్ఱి నరసయ్యా! ఏమన్నావు?-నీలాద్రి యన్యాయముగా కుమారుని పక్షము వహించుటా!—న ద్రోహము దలపెట్టుటా!—నేను చేసిన యుక్తమయిన పనియూగ డ నగుటవలన— ఏమి?—వేగమహాఁ కొని నీలాద్రిని నేక కాలముఁ మ్రింగి పిఠాపుర సింహాసనముపై నడుగు పెట్టవలసిన నావంటి గంగాధరరామారాయఁడు—

నరసయ్యా! నరసయ్యా!! ఇంతమాత్రముం దెలిసికొనలేక వా డ్డితోఁ బ్రవలో నుంటివిగాదా? అట్లే యుండుము!—నాకార్య సంసిద్ధియగువఱకును నీవటులే యుండుము. నీవే కాదు—విజయనగరము, సాలూరు రాజులు పదివేల సైన్యముం బంపిన విజ్ఞానశాలు రందఱు నిట్లే యున్నారు.....అవును. గంభీరహృదయుఁడగు గంగాధరుని హృదయముం దెలసికొన నెవ్వరితరము? అది సులభగార్యము కాదు—గంగాధరుఁడు రాజ్యమునకు వచ్చెనేని మిమ్ముల్లను మఱచువాఁడు కాఁడు." అని తలంచెను.

కాని, క్రమముగా యాధ్యాత్మమంతయుం జల్లారిపోవుటకుం బ్రారంభించెను. నాలుగైదు నిముషములలో నాతని హృదయము శాంతమయ్యెను. వెంటనే యాతనికి పాపయ్య సూరయ్యలు జ్ఞప్తికి వచ్చిరి. గుండెలు దడదడలాడెను. మొగము నందలి యరుణరాగము విలుప్తమై పాండురరక్తిమ దృశ్యమయ్యెను.

"ఛీ!—ఛీ!!—భీరుజనుండనుఁబోలె నేను నయితము పాపయ్యకును గీపయ్యకును సూరయ్యకును గీరయ్యకును గడగడవణకుచుఁ గూర్చుండునే వీర్యసంయుక్తమయిన వెలమకులమున నేను జన్మించి యుండలేదా? సాటివారిం గాంచిపోటు మానిసినయ్యు వెఱపడుటతగునా? నరసయ్య నాకుఁ గుడిభుజమయి యుండ. భయమెందులకు?—ఇఁక నెన్ని దినములో లేదు—సమీపించినది—దారుణసంగ్రామ మధ్యమున పాపయ్య సూరయ్యను వధించి తచ్ఛిరములం బితాపురపుఁ గోటకుఁ గాగృధ్రముల కాహారముగాఁ గట్టించెదను.....కాని, రహస్యము—హృదయమా! శాంతి వహింపుము—సర్వవిషయములను శాంతముగా జఱుఁగనిమ్ము. త్వరితపడితివేని సర్వకార్య వినాశమగును." అని తనలో ననుకొనియెను.

ఇంతలో నొక భటుఁ డక్కడకువచ్చి,—

—"మహాప్రభూ! సామర్లకోటనుండి పాపయ్యగారు వచ్చినారు. తమ దర్శనముం గోరుచున్నారు." అనియెను.

ఆమాటలు వినినతోడనే,—గంగాధరుని గుండెలదరెను. ఆతఁడు ప్రకంపితస్వనముతో—

"ఓరీ! ఏ పాపయ్యరా?" అనియెను.

"చిత్రాడ రావుపాపయ్యగారు మహాప్రభూ!"

గంగాధరుని స్థితి యపాయకర మయ్యెను. ఆతఁడేయుద్దేశముతోఁ దనకడకు వచ్చెనో యదిసయితము గంగాధరునకుఁ దెలియలేదు. ఆతఁడు ప్రత్యుత్తరమేమియుఁ జెప్పఁజాలక నిర్విణ్ణుఁడయినిలువఁబడెను.

---

౭ వ ప్రకరణము.

—:-(౦)-:—

పాపయ్యగారు.

ప్రత్యుత్తరమునకై కొంచెముసేపు వేచియుండి సేవకుఁడు గంగాధరునిఁ జూచి,—

"మహాప్రభూ! దొరవారు ద్వారమున వేచియున్నారు. ఏమని చెప్పమని సెలవు?" అనియెను.

గంగాధరుని మతి చెడిపోయి యుండెను. ఆతఁడేమియుఁదోపక నప్పటి కనుకూలముగా—"లోపల లేరని సాగనంపుము." అనియెను. ఆమాట యనుటతోడనే వారికిగంభీరమగు నొకమాటవినఁబడియెను

"ఏమోయిగంగాధరా! ఉండియే లేననిపించుకొనుచున్నావేమి? ఉండి లేనివాఁడ వయితివా!"

అది పాపయ్యగారి కంఠస్వరము—పరిహాసపూర్వకముగను సక్రోధముగను, గంభీరముగను నుండెను. భయకంపితుఁడై గంగాధరుఁడు తలయెత్తి చూచెను. ఎదుట నాజానుబాహులతో భీకరాయుధములతోడ నొక విగ్రహము కాన్పించెను. గంగాధరుని గుట్టు బయటఁబడియెను. ఆతఁడు వణఁకుచు తత్తరపడఁ జొచ్చెను.

పాపయ్య, ద్వారముందాటి లోపలఁ బ్రవేశించుచు —

"ఈచీకటింటిలోఁ గూరుచుండి లేడని చెప్పుమని పలుకవలసిన దొంగతనము నీ కేమి వచ్చినది?" అనియెను.

గంగాధరుఁడు కాతరస్వరముతో,

"అది వేఱువిషయము లెమ్ము. ఈవృత్తాంతమే కాదు. నీ వెప్పుడు వచ్చితివి—" అనియడిగెను.

పాపయ్య,—"తుద కీఘనమగు కపటవర్తనమును నేర్చుకొంటివా?—" అని తనలో ననుకొని—

నీతోఁ గొన్ని విషయములను మాటలాడవలయునని వచ్చితిని. ఈగ్రహచార మేమి? ఈయింటినుండి బయలకు రమ్ము మాటలాడవచ్చును." అనియెను.

గంగాధరుఁడు మాటలాడకుండ నామందిరమును వెలువడి పాపయ్యను వెంబడించుచు బయటకు వచ్చెను.

గంగాధరుని మనస్సు మనస్సులో లేదు. అతనివాత్రి పరిశ్రమను దలక్రిందులయి వివిధపరివర్తనములం గాంచుచునే యుండెను.

ఇరువురును బయటి యాసనములపైఁ గూర్చుండిరి. గంగాధరుఁ డచ్చటనున్న యొకరిద్దఱు సైనికుల నావలకుఁ బొమ్మని చెప్పెను. అచ్చట గంగాధరుఁడును, పాపయ్యయుం దక్క వేరెవ్వరును లేరు.

పాపయ్య గంగాధరునిఁ జూచి—

"గంగాధరా! నేను నీ విషయమై కొన్ని వినరాని మాటలను విని యది నిజమేమో యని నీవలనఁ దెలిసికొనవలయునని వచ్చితిని." అనియెను.

గంగా— తెలిసికొనుము.

పాప—నీవు పెద్దవాఁడవు. పదిమంది బంధువులలోఁ దలయెత్తుకొని తిరుగుచున్నవాఁడవు. రాజబంధుఁడవు. దుష్కీర్తిఁ గలిగినచో పాడయిపోవుటకుఁ గారణమగును. రాజ్యశాంతికి భంగముఁ దెత్తువు.

రాజుపైఁ గుట్రలు పన్నుచుంటివని తెలసినది. నీలాద్రి నీకే మపకార ము చేసినాఁడు. మాధవరాయని పరిపాలనమునకును నిప్పటికిని నేమి భేదము వచ్చినది. కుమారమహీపతికి రాజ్యమీయక నీలాద్రి తానే యపహరింపఁ దలఁచినాఁడని వారితో వీరితోఁ బల్కితివఁట! ఇది మి గుల నసంభవము కాదా!—నీలాద్రి యెన్నఁడయిన నట్టితలంపు గలిగి యుండెనా? అట్లాలోచించెనని నీవెట్లు తెలిసికొంటివి. అట్లు నిజముగా నాలోచించినను నష్టపడఁ గలిగినది నీవా!—గంగాధరా! పాపయ్యను సూరయ్యను మఱచిపోయితివా! చిన్నప్పుడాటలలో నొకమాఱు నిన్ను చాపచుట్టగ నెత్తుకొనిపోయి పాతగయలో ముంచితివి. జ్ఞప్తికి వచ్చిన దా! నాఁటి నుండియును పాపయ్య సూరయ్యలనిన నీకు ప్రక్కబెదు రు లేదా!—నీలాద్రిపయి నీ వేమాత్రము చేయి చేసికొనినను నీరక్త ముం గనులఁ జూచితివని తలంపవలసినదే!—రేపటిదినమే మేము జె మాబందికేఁ బోవుచున్నాము. నేను హితముఁగోరి ముందుగా నింత వచించుచున్నాము.

ఉ. ఈసున సైన్యసంఘముల హీనములం గడు సేకరించి పే
రాన వహించి శిస్తులన యంబు వసూలొనరింపఁ జూచినన్
రోసముఁ బూని వీరలయ రుద్రులు పాపయ సూరయాఖ్యులా
యాసము లేక సర్వబల మంతముఁ జేర్చెదరంచు నెంచుకో!!

ఇంతేకాక—గంగాధరా!—

ఉ. ఓటమి లేక మత్తగజ యుగ్మము పెన్మదువుం గలంచి న
ట్లాటవికాగ్రవీరను భ టాంచిత సైన్యము తోడు రాగ పో
రాటపునత్తరంగ కమ లాకర తోయములం దుఁ జొచ్చి యీ
పోటరిసోదరుల్ సుభట భూరిమృణాళ తతిన్ హరింపరే.

మ. సమరంబందునఁ బీఠకాపురచల త్సైన్యాగ్ని యుద్ధాభి యా
చ్ఛమదారణ్యముఁ గాల్చి ప్రజ్వరిల నా సంరంభముంగాంచి న

త్రిములగు నాలోచన లేనట్లు తోచుచున్నవి. వానికిటువోనని వీరయ్య తమ్ముని కుమారుడగు రామయ్య యను బాలుడు నిలువబడియుండెను; కాని, పెదతండ్రి స్థితినిగని పెట్టి నాతండు మెల్లమెల్లగా నచ్చట నుండి తప్పుకొనుచుండెను. తూలుచుదూలుచు నింటిలోనికివచ్చు వీరయ్య దీనింగని పెట్టి—

“పోరు—పోరు—ఓరిభడవా—అప్పుడే లోపలకుఁ బోవుచున్నావా? ఇటు రావేమి! చూడు రామయ్యా! నీకు ప్రపంచ జ్ఞానము తక్కువని చెప్పవలసి యున్నది. కాటంరాజు కథ వినలేదా! ఆయన రాణీల కథ తెలియదా! వాళ్లకున్న జ్ఞానము నీకు లేదు—కొంపగోంపలో నెందులకుఁ బుట్టితివిరా!—రామూ!—ఇటురా మీయమ్మనడిగి నాల్గు రూపాయలు నాలుగే తీసికొని బజారునకుఁ బో—వినుచున్నావా? జాగ్రత్తగావిను—ఆ ప్రక్క సందులోని అప్పన్నపాకిరి యింటిలోనికిఁ జూడు. ఒకవేళ మన నారాయుడు, సుబ్బయ్య వచ్చియుందురు. వాళ్లు కాచుకొనియుందురు. వాండ్రచ్చట నుండి లేచి—అవంగతివచ్చి నాతో చెప్పు—పో—పో—తొందరగా పో—” అనియెను,

వీరయ్య సందిగ్ధావస్థలోఁ బడిపోయెను. నాలుగురూపాయలందీసికొనిపోయి యేమి చేయవలయునో—పెదతండ్రి చెప్ప లేదు. అడిగిన నేమనునోయని భయము—తుదకు ధైర్యముఁ దెచ్చుకొని—‘రూపాయ లేమి చేయవలెను?” అనెను.

“ఆఁ! అడ్డే—అడ్డే—అడిగెదవో లేదో యనియే కనిపెట్టుకొని యుంటిని. ఈ మాత్రము గ్రహింప లేకపోతివా? నాలుగురూపాయిలను తీసికొనిపోయి—ఎంతయిచ్చినను సరే—మంచి చిక్కని పై పుగల కొబ్బరికల్లు తీసికొనిరా!—”అని వీరయ్య యాజ్ఞాపించెను. రామయ్య లోపలకుఁబోయి పెదతల్లితోడ-వీరయ్య పలుకులనుఁ జెప్పెను. ఆమె మొగము ముడుచుకొని —

"దొరలు చాకుర్లకోటనుంచి శిస్తులకొఱకు వచ్చినారు. నానా కష్టములంబడి శిస్తుసొమ్ము పూర్తి చేసి యుంచినాము. ఇప్పుడు దాని లోనుండి యాత్రకు కొఱకు కొంత వ్యయపఱచినచో తిరిగి పూర్తి చేసికొనుటకు మహాకష్టము." అనియెను.

పిల్లవాఁడు—"ఇప్పుడేమి మాటలాడినను మన బుఱ్ఱలు గొట్టు స్థితిలో నున్నాఁడు. తరువాత సర్వవిషయముల నాలోచించుకొందము. ఇప్పుడు నాలుగు రూపాయల నిమ్ము." అనియెను.

వీరయ్యభార్య తనలో—"ఈ తాగిన స్థితిలోవచ్చి వారు శిస్తుల నడిగినచో సొమ్మియ్య లేదనుటయేకాక, తగవుకూడ వచ్చునేమో యని తోచుచున్నది. రాజులతో తగవులనిన సామాన్యముఁ గాదు. ఏమి వచ్చునో తెలియదు. ఆఁడుదానను నేనేమి చేయను." అనుకొనియెను.

వీరయ్య బయటి మంచముపై తన శరీరమునుఁ దానెఱుఁగని చిదానందస్థితిలోఁ బరుండియున్నాఁడు.

"అక్కడుంటేనేమిరా మన మిక్కడుంటేనేమిరా! ఊరికే రెణ్ణాళ్లపాటుండి పోయేటందుకూ!......ఓసీ—యింటిదానా! రేపు మూటా ముల్లేకట్టూ—బ్రహ్మంగారి తత్త్వంలో యెక్కడున్నా వొకటే అన్నాఁడు. ఈవేళ యింట్లో రేపు మంట్లో—ఈపాడు దోమాడలో నుండుటకు నాకిష్టములేదు. మామిళ్లపొలము యిసుకపొలము తెగనమ్మి వేయుదును. బుచ్చయ్య—సామి చెట్టియొక వాటా వేసికొని కొనెదననుచున్నారు......పిల్లా నీకు భూమి యమ్మెదననిన కోపముగా నున్నట్లున్నది. అప్పుడే మొగము ధుమధుమలాడుచు సెగయెక్కవయిన మినపరొట్టెవలె నగుచున్నది. నీకు కోపమెందుకే—నీపుట్టింటి కుంకుమమాన్యం నీకింద వదలిపెట్టెదనులే—నేను పోయినను నీ కక్కఱకువచ్చును. మనోవృత్తికింద—నీ బాబుగా రిచ్చినది నేను తినెద ననుకున్నావా! వెఱ్ఱిదానా! భూమి యమ్ముటమాత్ర మెందుకనుకొన్నావు?—కాశీయాత్ర కోసరము—"

భార్య మనస్సు చివుక్కుమనియెను. మనుష్యుని నోటివెంట వాక్యములును వాని శుభాశుభ భావిఫలముల ననుసరించియే యుండును. ఆమె—తన హృదయమునకూడా నాతని వాక్యముల నన్నిటిని సమన్వయించుకొని యశుభమునకుఁ దల్లడిల్లఁ దొడంగెను. విచారించుచున్న భార్య మొగమువంకఁ జూచి వీరయ్య "పిల్లా! ఏడుపుగొట్టు మొగము. ఎప్పుడు నేడుపేనా?" అనియెను.

భార్య యిఁక తాలిమి నిలుపలేక—"ఇఁక పరుండుఁడు; వెఱ్ఱి మాటలాడక!" అనియెను.

"హా హ్హా హ్హా హ్హా! పిల్లా! వెఱ్ఱిబాగులదానవు సుమా! నావి వెఱ్ఱి మాటలా! నేను తాగితి ననుకొనుచున్నావు. మన వేమన్నగారేమి చక్కని వేదాంత మార్గమును చెప్పినాఁడో తెలియ లేదా!—

ఆ. తాగి తాగి తాగి ధరణిపైఁ బడుదాక
తాగెనేని తన్నుఁ దాను తెలియు
తాగ లేనివాఁడై తాగుబోతరయంగ
విశ్వదాభిరామ! వినురవేమ!! —

చూఁచితివా! పిల్లా— కటకంలో కాటంరాజు కామన్నను చంపఁబోయినప్పుడు వేదాంతమార్గము చేతనే కాదా కామన్న స్వర్గమునకుఁ బోయినది.

"ఆ. గాజుకుప్పెలోన గడగుచు దీపంబు
యెట్టులుండు జ్ఞాన మట్టులుండు
తెలిసినట్టివారి దేహంబులందును
విశ్వదాభిరామ! వినురవేమ!!" అని చెప్పినాఁడు.

భార్య ఆతనిమాటలనువిని విచారింపఁదొడంగెను. ఏదియోదారుణకార్యమే జఱుఁగనున్న చిత్రిచర్య లామె హృదయమునఁ దోపఁదొడంగెను. ఇంతలో కల్లుముంతనుఁ బట్టుకొని రామన్న వచ్చెను.

రామన్నను జూచి భార్యలోపలకుఁ బోయెను. రామన్ననుఁ జూచి—

వీరయ్య

"అప్పుడే వచ్చితివిరా! నీకాళ్లలో పాదరస మున్నదిగాని రక్తము లేదు." అనిపలికి—యాముంతనుఁ దీసికొని మాత్రి రెండుగుటుకలను మ్రింగి—"రామా! మనవాళ్లు నారాయుఁడు సుబ్బయ్య యేమయినారు!" అనియెను.

రామ—వారువచ్చి నీకొఱకు కనిపెట్టుకొని యున్నారు. ఈదినమున నీవు వచ్చెదవో లేవో కనుఁగొమ్మని చెప్పినారు.

"ఆ!—ఆ!—నిజమేనా!" అని పలుకుచు వీరయ్య లేచెను. ఆతఁ డిప్పుడు నారాయుఁడు సుబ్బయ్యలతో జూదమాడుటకుఁ బోవలసియుండెను. డబ్బు భార్య నడుగవలెను. వీరయ్య వెనుకఁదీయఁ జొచ్చెను. కాని, జూదమునకుఁ బోవలయునని మిగుల తొందరగానుండెను. ఏమయినను మంచిదే యని తలఁచి—

"రామా!—మీయమ్మనడిగి యిప్పు డెంతసొమ్ము తీసికొనిపోయితివి?" అని యడిగెను.

"నాలుగురూపాయలు—"

"నాలుగురూపాయలా!—ఇప్పుడు నాలుగువంద లడిగితీసికొని రమ్ము—......సంశయింపకు—నారాయుడి కాటరాను—సుబ్బిగాడాటగాడే కాని, వట్టితులువ—వాఁడు నన్ను గెలువ లేఁడు—వాఁడికిప్పుడు దినములు మంచివిగావు. నాలుగువందలు తీసికొని పోయితినో—నాలుగువేలు తెచ్చెదను. నాకు గురుఁడు పదకొండింట నున్నాఁడని నీకుఁ దెలియదా!—పో—పో—"

"బాగుగానే యున్నది." అని తనలో ననుకొని రామన్న లోపలకుఁ బోయెను. కాని, యచ్చట నామె కనుపడలేదు. రామన్న మెల్లగావచ్చి—"అమ్మ యెక్కడకో వెళ్లినది. బహుశః నీళ్లు తెచ్చుట కొఱకై యుండును." అనియెను.

వీరన్న భార్య—రామన్న తెచ్చిన వర్తమానమును విని జూదమునకు డబ్బియ్యవలసి వచ్చెననియే పొరుగింటికిఁ బోయియుండెను. దానిని గ్రహించి వీరన్న మెల్లగా లేచి లోపలకు వచ్చెను. అతఁడు తూలుచుఁ దూలుచువచ్చి పెట్టె బ్రద్దలుకొట్టెను. పెట్టెను బ్రద్దలు కొట్టి యాతఁడు లోపలనున్న నాలుగువందల రూపాయిల సంచులనుఁ జూచెను. ఆతఁడు వికాశముఁ జెందిన మొగముతో—

"నాధనమిదే—నాసిరియిదే—పదివేలు—ఛీ—నాబుద్ధిమందగించినదా! పదిలక్షలు గణించఁగలను." అనుకొనియెను.

కాని, యింతలో నాతనిచేతి నెవ్వరో వెనుకనుండి వచ్చిపట్టుకొనిరి. ఉలికిపడి వీరయ్య వెనుకకుఁ జూచెను. అది యాతని భార్యయే! ఆమెనుఁ జూచి వీరయ్య భయకంపితుఁ డయ్యెను. ఆతఁడు దొంగతనముం జేయుచున్నవాఁడు. దొంగ దొరికి పోయెను. వీరయ్య పండ్లికిలించి నవ్వుచు—నామె చేతులను పట్టుకొని—

"పిల్లా! దొంగ దొరికిపోయినాఁడు—కాని, డబ్బుమాత్రము వదలఁడు. ఈరోజున నాలుగువందలతో నాలుగు లక్షలను సంపాదింపకపోయినచో నాపేరు వీరయ్య కాదు. వదలు-ఇప్పటికివదలు పిల్లా—" అనియెను.

అతఁ డామె కాళ్లపైఁబడి మాటిమాటికిని మ్రొక్కుచుండెను. త్రాగి యొడలు తెలియని వీరయ్య నామె యేమనఁగలదు. ఆదురవస్థనుఁ జూచి విచారించుచు నామె "ఇదియేమి గ్రహచారము—త్రాగుడుక్రింద కొంతయు జూదముక్రింద కొంతయు వెచ్చించి యిల్లుగుల్ల చేయుచున్నారు. పెట్టెలను బ్రద్దలుచేసి ధనమును సంగ్రహించుటకు నయితేము నేర్చినారు. నేను దీనినంతను సహింపలేను. పిఠాపురపువారైలు నిస్తులకు వచ్చినారు. ఇప్పుడేమి యిచ్చెదను?" అనియెను.

ఆమాటలువిని వీరయ్య భీకరమయిన స్వరూపముతోఁ గేకవేయుచు లేచి నిలువఁబడెను. ఆతనికన్ను లెఱ్ఱగా నుండెను. సహజభయంకరమయిన మొగ మిప్పుడు పిశాచమువలె నున్నది.

“పిఠాపురపుదొరలా!—పిఠాపురపుదొరలు నన్ను వీరయ్యవని యెఱుఁగ రనుకొంటివా! ఈసంవత్సరముకూడ పిఠాపురమునకు శిస్తులు కట్టెదమనుకొనుచున్నావా! వెఱ్ఱిముండా నోఱుమూసికొన లేక పిఠాపురపు శిస్తులు శిస్తులని కొట్టుకొని చచ్చుచున్నావేమి? గంగాధరరావుగారన్ని సంగతులను నాతోఁ జెప్పినాఁడు. ఒక దెబ్బకు పాపయ్య—ఒక్క దెబ్బకు సూరయ్య మాఱుమాటాడిన నింకొక దెబ్బకు నీవు.”

భయంకరముగా రాక్షసునివలె గంతులు పెట్టుచున్న వీరయ్యకు భయపడి భార్య యచ్చటనుండి తొలఁగి మెల్లమెల్లగా నావలకు వెడలిపోయెను. తరువాత, వీరయ్య యాపెట్టెనంతను తలక్రిందులు చేసెను. అందున్న నాలుగువంకలను మూటఁగట్టుకొనెను. పోవుచుఁ బోవుచు నాతఁడింకొకమాఱు కల్లుముంత దగ్గఱకుఁ బోయెను. దాని నంతను వట్టిదిచేసి—“గమల్ల ముండకొడుకు చంద్రిగాడు కొంచెమె పోసినాఁడు. కానీ— నాచేతిలోపడక పోఁడు.” అనుచు దారియంతయు నుమియుచు నిల్లువదలి వెడలిపోయెను.

౬వ ప్రకరణము.

ద్యూతమందిరము.

ద్యూతమందిరములోనికి తూలుచు వీరయ్య ప్రవేశించెను. అచ్చట నారాయుఁడును, సుబ్బయ్యయు నుండిరి. వారు వీరయ్య యంత ప్రబలముగా సురాపాన మొనరించి యుండలేదు. వారు జాగ్రదవస్థలో నుండిరి. “వీరయ్య కిప్పుడే తెల్లవారినది!” అని నారాయుఁడు పరిహాసముగా ననియెను.

వీర—మా యింటిముండ పోరుపడలేక పోయితిని. ఈదినమున నాలశ్యమున కిదే కారణము.

సుబ్బ—తిరువాత నింటిముండల విషయమయి మాటలాడుకొనవచ్చును; కాని! యిప్పుడాట మొదలు పెట్టుడు.

వీరయ్య స్పృహ తెలియనిస్థితిలో నుండుటచేత—నాతనిస్థితి తీవ్రముగా నుండెను. మాటలు తీవ్రములు—నడక తీవ్రము—అన్నియు నట్లేయుండును. అతఁడు ప్రతిపందెము నాదు తా నే గెలుచుకొందు ననుకొనుచుండెను. సుబ్బయ్యయు, నారాయుఁడును నొకరి మొగము లొకరు చూచుకొనిరి. వారేమియో సౌంజ్ఞలనుఁ జేసికొనిరి. దానిని వీరయ్య కనిపెట్టలేదు.

ఆట ప్రారంభించిరి. వీరయ్య యేబది రూపాయలను కాఁపుఁగాచెను. ఏఁబదిరూపాయల కాతని కామాఱు నూటయేఁబది రూపాయలు వచ్చెను. వీరయ్యకొడలు తెలియలేదు. ఆనందమున శరీరము పరవశమయ్యెను. అతఁడు పకపకనవ్వుచు—నారాయుని సుబ్బయ్యనుఁజూచి "సుబ్బయ్యా! మాయింటిది వెఱ్ఱిబాగుఁబది—నేను త్రాగితినని నాకొడలు తెలియదని డబ్బు పాడుచేయుదునని దానినమ్మకము. నేనిప్పుడు పాడుచేయుచున్నానా? ఏఁబదిరూపాయలతో నూటయేఁబది రూపాయలను సంపాదించితిని. నిముసములో నూఱురూపాయలు—నాల్గువందలతో—నీదినమున నాల్గులక్షలను సంపాదింపవలెను. ఏమి! నారాయుఁడూ! మాటాడవేమి? నామాట లబద్ధమా!" అనియెను.

నారాయుఁడు సుబ్బయ్య శిరఃకంపముచేయుచు నవ్వి—"అవునవును. అభ్యంతరమేమి?" అనియెను.

తిరిగి యాటఁ బ్రారంభించిరి...ఆయాటకు వీరయ్య నూఱురూపాయల నొడ్డెను. నూఱు రూపాయలకును మూఁడువందల రూపాయలను గెలుచుకొనియెను. ఈమాఱు వీరయ్య యానందము వర్ణనాతీ

తమయిపోయెను. ఇప్పుడు వీరయ్య తన ధనము నంతను నొక్కసారి చూచుకొనెను. అది యేఁడువందలయి యుండెను. పదినిముసముల లోపల మూఁడువందల చొప్పున గంటలో నెంతసొమ్ము సంపాదింపవచ్చును? ఆలెక్కను దినమున కెన్నిరూపాయలు సంపాదింపవచ్చును? వీరయ్య యొక్క మూఁఢి లెక్కయంతయు హృదయమునఁగావించుకొని సంతోషముచే నొడలు పట్టలేక పకపకనవ్వఁ జొచ్చెను.

“వెఱ్ఱిముండకొడుకా! ఎగిరిపడకు—” అని సుబ్బయ్యయును, నారాయుఁడును తనలో ననుకొనిరి. తిరిగి యాట ప్రారంభమయ్యెను. వీరన్ననుఁజూచి—సుబ్బయ్య,

“ఈమాఱు పందెమెంత?” అనియెను.

అప్పుడు వీరయ్య తనలో—“ఈమాఱు నాలుగువందల లొడ్డితినేని పండ్రెండువందలను గణింపవచ్చును.” అని తలపోసి “నాలుగువందలు.” అనియెను. తిరిగి ఆటనుఁ బ్రారంభించిరి.

వీరయ్య ఆటను అతిశ్రమతోఁ బరీక్షించుచు తనలో—“పండ్రెండువందలు—పండ్రెండువందలు—” అని గొణుగుకొనుచుండెను. కాని, యదృష్టము తలక్రిందులుగాఁ దిరిగిపోయెను. ఈమాఱు వీరయ్య గెలువలేదు. నాలుగువందల రూపాయలును నారాయుఁడు గెలుచుకొనియెను.

ఈమాఱు వీరయ్యకు రోష మధికమయ్యెను. ఆతఁడు సుబ్బయ్యనుఁజూచి—“ఎల్లప్పుడును నేనే గెలుతునా?” అనియెను. సుబ్బయ్య నారాయుఁడి మొగము నోరఁగంటఁ జూచి కొంచెముగా నవ్వి—“అవును.” అనియెను. తిరిగి ఆట ప్రారంభమయ్యెను. ఆటలోన రెండువంద లొడ్డిరి. ఈమాఱు రెండువందలను సయితము వీరయ్య యోడిపోయెను. వీరయ్యకు రోషము మిక్కుటమయ్యెను. గర్భశోకము మండుచుండెను. దానితోపాటు కల్లు పట్టువదలుచు కైపు తగ్గుచుండెను.

ఆతని కన్ని విషయములును జ్ఞప్తికి వచ్చుచుండెను. అటువంటి గూపాయములు నష్టపడిపోయెనుఁ ఈయాట తప్పక గెలువవలయునని సంకల్పించుకొనియెను.

"ఒడ్డు—నూఱురూపాయలు" అనియెను.

ఆట ప్రారంభించిరి. వీరయ్య మొగము తెల్లఁబడిపోయెను. ఆటపోయినది. ఆతని కింకే యాధారమును లేదు. దరిద్ర్యమంతయుఁ జెల్లిపోయెను. కల్లు పట్టంతయు వదలినందున ధననష్టమునందలి పరితాప మిప్పుడు తెలియుచుండెను. రోషముచే కన్నులెఱ్ఱనడియెను. ఆతని కిప్పుడు సుబ్బయ్యను, నారాయుని మ్రింగివేయవలయునని యున్నది. తిరిగి యాట ప్రారంభింపవలయునినచో ధన మేమియును లేదు. ఇప్పట నాడుటకు లేదు. శిస్తులు కట్టుటకు లేదు. ఆవల భార్యను ముఖము జూచుటకు లేదు. ఇట్టియవస్థలోఁబడి వీరయ్య తల్లడిల్లఁ జొచ్చెను. ఆతని మనస్సు సంచలితస్థితియందుండెను.

అప్పుడు నారాయుఁడు సుబ్బయ్యను చూచి నవ్వుచు "సుబ్బయ్యా! నాల్గులక్షలను జయింపఁగల వీరయ్యవద్ద నిప్పుడేమియును లేదా!" అనియెను.

వీరయ్య కామాటతో శరీరము భగ్గుభగ్గున మండిపోయెను. ఆతఁడు ప్రక్కనున్న కఱ్ఱఁ దీసికొని లేచి నారాయుఁడి ప్రక్కకు వచ్చెను. నారాయుఁడును నచ్చటనున్న యింకొక కఱ్ఱనుఁ దీయఁబోయెను. కాని, సుబ్బయ్య అడ్డమువచ్చి—"వీరయ్యా! ఇది తగవులాడుకొను స్థలము కాదు. తిన్నగా ఆట నాడుము. లేదేని యింటికిఁ బోవుదము." అనియెను.

వీరయ్య క్రోధముతో "మీకపట మంతయును నే నెఱుంగక పోలేదు. ఇంతటి ధననష్టముంబొంది నేనుకూడ మీతో నింటికి వచ్చెదనా! కూర్చుండుఁడు. సుబ్బయ్యా! నాకు రెండువందలు బదులిమ్ము. ఈయాటలోఁ దీర్చివేసెదను. ఈయాటకు రెండువందలొడ్డుము." అనెను.

సుబ్బన్న సమ్మతించి—"ఈ యేటితో నిచ్చి తీరవలయును." అనిపలికి తన పుస్తకమునుంచి మాటలను ప్రారంభించెను.

ఈమాటలు వినియును వీరయ్య ఊరకుండిపోయెను. వీరయ్య తెల్లమొగము వేసెను. నారాయుఁడు చేతులు పిసుకుకొనుచు నిస్సహాయుఁడై యచ్చటఁ గూర్చుండెను. ఆతని కేమియుఁ దోచుటలేదు. వెనుకటి కష్టమంతయు నుండఁగా—సుబ్బయ్యకు రెండువందలప్పు పడియున్నాఁడు. దానినిఁ దీర్చుటెట్లు?

వీరయ్య స్నేహితులు నన్నింటినిఁ జూచి నారాయుఁడు లోలోపలనే మహానందము నందఁజొచ్చెను. సుబ్బయ్య యంతనిఁ జూచి—"నా రెండువందలనిచ్చి కదలవలయును." అనియెను.

వీరయ్య "నాపని సహాయకారిగా నున్నది; తరువాత నిచ్చెదను." అనియెను.

సుబ్బ—నాకది తెలియదు; నేనిచ్చిన వాఁడవా లేదా!

వీర—అప్పును. గెలువనున్న నెట్లిచ్చెదను?

సుబ్బయ్యకు కోపమువచ్చెను; సుబ్బయ్య వీరయ్య బలవంతుఁడని యెఱుంగును. అయినను తనకు నారాయుఁడు గలఁడను ధైర్యమొకటి. త్రాగియుండిన వీరయ్య తమ్మేమియుఁ జేయలేఁడని ధైర్యమొకటి. ఈ రెండు ధైర్యములతో సుబ్బయ్య వీరయ్య ననరానిమాటల ననఁజొచ్చెను. వీరయ్య ప్రకృతివలననే శాంతుఁడుఁగాఁడు. అందానాఁడు తొమ్మిదివందల నోటిపోయి కడుపుమసలియుండెను. అందువలన నారాయుఁడును మాటమాటలఁ దొడఁగెను. ఇరువురును కొంతతడవు వాగ్వాదము గావించుకొని తుదకు చేతులుకలుపుకొన సిద్ధముగానుండిరి. అట్టిసమయమునఁ గవాటమునెవ్వరో తట్టఁజొచ్చిరి.

అందఱును నిశ్శబ్దముగా వినిరి. ఆట యెవ్వరికినో గౌరవనీయుఁడగు పెద్దమనుష్యుని కంఠస్వరము నారాయుఁడు తెలుసుకొని మా

చెను. సమున్నత శరీరముఁగల యొక పెద్దమనుష్యుఁడు లోపలఁ బ్ర
వేశించెను.

ఆతనిఁ జూచుటతోడనే గుర్తుపట్టి వీరయ్య యాయనకు నమ
స్కారము చేసి "ఓహో! చింతపల్లి గంగాధరరామారావుగారా!" ద
యచేయుఁడు; అని కూర్చుండుట కొక యాసనము నిచ్చెను.

గంగాధరుఁడు కూర్చుండకయే—

వీరయ్యా! నీతో నవసరమగు పనియున్నది. అనియెను. వీరయ్య
మొగము వెలవెలఁబారఁ గొడంగెను. ఈదొమ్మీవ్యవహార మీతనికిఁ
దెలియునేమో యని వీరయ్య భయముతో "వచ్చెదను." అని పలికి
తలవంచుకొనెను.

ఈవిషయముల నన్నిఁటినిఁ దిలకించి యనుమానముతో గంగా
ధరుఁడు—"ఈయల్లరి యంతయు నేమి? మీరు ముగ్గురు నిచ్చట నేమి
చేయుచున్నారు?" అనియెను.

సుబ్బయ్య సర్వవృత్తాంతములనుఁ జెప్పివేసెను. గంగాధరుఁడు
నిర్లక్ష్యముతో—"ఇంతేనా! నీకీయవలసినది రెండువందలేనా?" అనియెను.

సుబ్బ—అంతే—

గంగా—ఇదిగో నీ రెండువందలు—

గంగాధరుఁడు వెంటనే రెండువందల రూపాయలనుఁ దనజేబులో
నుండితీసి యిచ్చివేసెను. వీరయ్య కపరిమితసంతోషముఁ గలిగెను.

గంగా—వీరయ్యా! సుబ్బయ్యా! నారాయుఁడూ! ఇప్పుడుమీ
తో నొకరహస్యమగు రాజకీయవ్యవహారముఁ గలదు. చెప్పెదను కూ
ర్చుండుఁడు.

గంగాధరుని మాటను ముగ్గురును శిరసావహించి యచ్చటఁగూ
ర్చుండిరి. గంగాధరుఁడును నాసీనుఁడయ్యెను.

---

౯ వ ప్రకరణము.

—:-(o)-:—

దోమాడలోని సమ్మె.

గంగాధరుఁడు వీరయ్యను, సుబ్బయ్యను, నారాయణునిం జూచి యిట్లనియెను—

వీరయ్యా! సుబ్బయ్యా! నారాయణుఁడా! మీ రీమాటలను జాగరూకతతో వినవలయును. ఇది సామాన్య విషయము కాదు. పిఠాపురాధీశ్వరుఁడగు మాధవరాయఁడు చనిపోవునప్పుడు కుమారుఁడగు పెదమహీపతిని నా చేతులలోఁ బెట్టి—"బావా! రేపటినుండియు నాతమ్ముఁడు నీలాద్రి సర్వాధికారము నెఱపును. నిజము లోన వానికి రాజ్యకాంక్ష కొంచె మధికమయినదే! కావున నీవు వానిని పాముం జూచినట్లు చూడవలయును. నీలాద్రి యెన్నడో యొకనాఁడు పెదమహీపతిని కాటు వేయకమానఁడు. ఇది తరతరములనుండియు వచ్చుచున్న పిఠాపురసంస్థానముగాని వేఱుఁగాదు; నిన్నే నమ్మియున్నాను. కుఱ్ఱవాఁ డెదుగునప్పటికి వానికి రాజ్యము ప్రాప్తించు నుపాయముచూచి నీవురక్షింతునని యభయమొసంగిననే కాని, నాప్రాణము లానందముతో నీ శరీరమును వదలవు." అనిపలికెను. నేనట్లే చేతిలో చేయివైచితిని. ఇది యంతయును మాధవరాయని చరమకాలమున జరిగిన మహాదేకాంత విషయము.

"దేనిని మాధవరాయఁడను మానించుచు విడువలేక విడువలేక తన జీవములను విడచియుండెనో—యావిషయ మిప్పుడుసరిగా తటస్థించినది. ఎల్లవిషయములను నేను వీరయ్య కిదివఱకే వచించియుంటిని. పెదమహీపతి కిప్పుడు రాజ్యాధికార సమయము వచ్చినది. మా యక్క—రవణమ్మగారును రాజ్యస్థితిం దలపోసి కన్నీరుమున్నీరుగాఁ గార్చుచున్నయది. మీరందఱును మాధవరాయనికి నమ్మినబంట్లు—మీ తాత

మంత్రులందఱును పితాపుత్రాన్వయము నవిశ్వాసమునకు [illegible] నిర్మిం
చి యున్నారు. వీరలు విశ్వాసము గలవారలు. ఇప్పుడెల్ల [illegible] మా
విశ్వాసమును మానవలెను. సిలాదిత్య తన పట్టుబలముగాం [illegible]ని
సామంతుండయి యున్నాఁడు. ఆతని కేమి [illegible] చు
న్నాఁడు?......అట్లని కుమారుఁడు భట్టుండయి [illegible]!
ఇప్పటివఱకు మనమందఱము గాజుల [illegible]
ద్యుండవలసినదేనా! విశ్వాసము [illegible]!
ఇన్నినాళ్లనుండియు రాజధనముండిన విశ్వాస[illegible]
సబంట్లు సమయమున కక్కఱకు రారా! [illegible]
మెప్పుడు? —సిలాదిత్య రాజ్యసర్వస్వమును భట్టుణకు [illegible]
తమగు నానాశాస్త్రాలము [illegible]
ద్యుక్తుఁడయియున్నాఁడు. చిత్ర[illegible]
యును వానిపక్షమయి యున్నారు.....భట్టుమలు [illegible]
సూరయ్యలు వీరులే యగుదురు. అయినను [illegible]
మియును లేదు. మనకు [illegible]
ము, పాలూరు, జయపురం [illegible]
బంపినారు—సిద్ధముగా నున్నవి. మనవారలును [illegible]
యున్నారు. పన్నులు వసూలుచేయుచునే యున్నారు. [illegible]
[illegible]జను పన్నులిచ్చినతోడనే రయితులు—[illegible]
సాయని నొక్కమాఱు స్మరించుకొని [illegible]
[illegible] రాజ్యమునకు వచ్చి మమ్ము [illegible]!—[illegible]
కర్తవ్యదయ మగునుగాక!" అనిపలుకుచు పన్నులు [illegible]
వాపయ్య సూరయ్య లియ్యకోలనేయున్నారు. [illegible]
ఈదినమున కొందఱు రయితులు—[illegible]
[illegible]

[illegible] జల్లింపవలసినపని లేదని తెల [illegible]. [illegible] సేనాపతి పక్షమునందిప్పుడొడ [illegible] పని చే [illegible]. వేగముగా బయలుదేరి రయితుల [illegible] యయినను నీలాద్రికీయ [illegible]. [illegible] వచ్చుననియును, రాజాగ్రహపాత్రు [illegible] భీతిల్లవలదు. రాజెవ్వఁడు? [illegible]! [illegible] నిర్భీక్షింపఁగలము. [illegible] సేనాపతియే రాజు. దోమాడ [illegible] రాజుసర్వస్వతో పాటు [illegible] కోలాహలము జఱుఁగ [illegible] జాగుచేయఁగూ [illegible]. [illegible] లెవ్వరును పా ప య్యే [illegible] రాజభటులు వచ్చి రేని వారి [illegible] వచ్చేనేని ప్రచండ [illegible]! ......ఇంకొకమాట! [illegible] బలి వేసినవారికి [illegible] గౌరవ ముండును— [illegible]! [illegible] చేయువారియు [illegible]! [illegible] లెండు! [illegible]—"

[illegible] అతి [illegible] యుండవలెను, వెఱపుఁ [illegible] మున్ను పుటము [illegible] వణఁకుచుండెను.

రైతులును భీకరాకృతులం దాల్చిరి. వారందఱు నొక్కమాటే లేచి—"బాబూ! భయములేదు. సూరయ్య యనిన లెక్కేమి? పాపయ్య యనిన బిసాదేమి?—వీరి కెవ్వరు వెఱతురు వారు—దోమాడ రైతు లిదివఱ కెవరికిని భయపడలేదు. ఇప్పుడును భయపడరు. ముందుగా కరణముమీఁద విఱుచుకొని పడవలెను. వాఁడు లెక్కలనుఁ దీసికొని సూరయ్య పాపయ్యల దగ్గఱకుఁ బోయెదననిచో—దుడ్డుకఱ్ఱతో వానినెత్తిపై నొకదెబ్బ!—దొరగారూ! మీరింటికిఁ బొండు—మేము సమ్మెకట్టి నిముసములో దోమాడ నయోధ్యగాఁ జేసెదము." అని పలికిరి.

గంగా—మిక్కిలి జాగ్రత్త—సమ్మె బలమగువఱకు నీవార్త యెచ్చటనుఁ దెలియఁగూడదు. రైతుల నందఱిని రహస్యముగాఁగూడఁగట్టి చేయఁదగిన ప్రయత్నమంతయుఁ జేయుచున్నాము. మీరు సాంకేతికముగా—కొమ్ము నూదతిరేని నేను సైన్యములతో వచ్చి పడిపోయెదను......నేనిఁక వెడలిపోవుచున్నాను. వీరయ్య ప్రభృతులారా! జాగ్రత్త! పిఠాపురసంస్థానము జాగ్రత్త!!—

గంగాధరుఁ డందఱకునుఁ బరాకులు చెప్పి చేయవలసిన సన్నాహముం జేసి వెడలిపోయెను.

విచిత్రమయిన రాజ్యతంత్రము దోమాడలో నాదినమున గంగాధరునిచేఁ గావింపఁబడియెను. ఈవృక్ష మెదిగి యెట్టిఫలితము నిచ్చునో యెవ్వరికెఱుక?—ఆంధ్రదేశాంబరమునఁ గ్రమ్ముకొనిన యకాల మేఘరాశి మెల్లమెల్లగా గర్జించుటకుఁ బ్రారంభించుచున్నది.

అనతికాలములోననే వీరవరాశిధారావిద్యుత్తీక్ష్ణకాంతులునుఁ గాన్పింపఁగలవు. వర్షపతనమునకు విరామము లేదు. సమీపించుచున్నది. ఆంధ్రలోకపుశాంతి మఱియొక్కమారు జారిపోయి రౌద్రరసరంగస్థలము గాఁబోవు చిహ్నము లొకటివెంట నొకటిగాఁ దోచుచున్నవి.

భిక్షాపాత్రమే చేసిన గారామయ్యను." అనుకొనుచు మంచమును లోపలం జెక్కి బయటికి పోయెను.

రత్న బయటనుండి లోపలికి వచ్చునప్పటికి కచ్చేరి నాటి స్నేహితురాలగు మహాలక్ష్మి గోడచాటున నిలువంబడి యున్న విషయములను వినుచుండెను. రత్న భయపడెను. తాము మాటలాడుకొనినది రామచంద్రుడు వినెను. మహాలక్ష్మి ముఖలక్షణముం బరికింపంగా వినినట్లు నవ్వుచున్నది! ఎచ్చటినుండియో బయల్పడిన వారి రహస్యము — తన మనసులోని రాజద్రోహమునకు స్థాపకస్థితి యొకటి బయలుపడునేమో యెవ్వరికి తెలియును?

రాజులతో బ్రాహ్మణులతో చెలగాటములు నాటివి. నా దివి నిజముగా పాపపు ప్రయత్నములలో నేనింత స్వాతంత్ర్యమును లేదు. గోడలకు చెవులుండునను సామెత నిజమగుచున్నది. ఏ రాజభటుడు చేసే వేళ నే పనికి యుండి నేమి చేయుందునో?

మహాలక్ష్మి రత్నకు బాల్యస్నేహితురాలు — సామర్లకోట పిఠాపురంనుండి బుట్టినిల్లు — రత్నని రాజమహేంద్రిలో నిచ్చి పెండ్లిచేసిరి. మహాలక్ష్మిని పిఠాపురపు భటులలో నొకడగు జానకిరామునకిచ్చి పెండ్లి చేసిరి. జానకిరాముడు దివ్యాంగ సమారంభకమునకు వచ్చినందువలన మహాలక్ష్మియు వానితో వచ్చి తన బాల్యస్నేహితురాలిం జూచుటకు రత్న యింటికి వచ్చియుండెను.

రత్నను జూచి మహాలక్ష్మి — "అక్కా! రహస్యము లేదేమో మీ మాటలు వినుచున్నానని యిచ్చటనే నిలబడిపోయితిని!" అని నవ్వెను.

రత్న — ఏ రహస్యములున్నవి... నీ వెంతసేపటిక్రింద వచ్చితివి?

మహా — కొంతసేపైనది. కాని, నీ వింతగా చెప్పవలసినదేమిటి? నిజముగా నీ రహస్యము చెప్పవా! గంగాధరుడు రాజనవా! —

రత్తి—మన కెందులకమ్మా దొరలవిషయములు. ఎటుపోయి యెటువచ్చిన మన పీకలు పట్టుకొనును.

మహా—వెఱ్ఱిదానా! అంత భయమెందులకు నీకు? అవును. నీ మగఁడు కల్లుగీసుకొనువాఁడు కనుక నీకు భయమే—నామగఁడు రాజభటుఁడు. మన కేమిభయమున్నది?—చెప్పు చెప్పు—ఆవిషయ మేమి?

రత్తి—నీవు వింటివాయేమి?

మహా—కొంతకొంత వింటిని.

రత్తి మహాలక్ష్మికి తనమగఁడు చెప్పిన విషయమంతయుఁ జెప్పి "దీనిని నీవెక్కడనయినఁ జెప్పినట్లయిన నన్ను చంపుకొన్నట్లే సుమా మహాలక్ష్మీ!" అనిపలికెను

రత్తి—"మన కెందుకమ్మా! దొరలమాటలు" అనిపలికి కొంత తడనది యిది మాటలాడి మెల్లమెల్లగా నింటికిఁ బోయెను.

మహాలక్ష్మి నారదునివంటి దుస్స్వభావముగల యాఁడది. ఆమె యానాఁడొక రాజకీయమహారహస్యమును వినియున్నది ఆమె కేమియు ను దోచుటలేదు. ఈవార్త నెవరి చెవినయినను వేయవలయును. అప్పుడు నిద్దురపట్టవలయును. ఆమె—"గంగాధరుఁడు రాజ్యమేలునఁట! గంగాధరునకును నామగనికిని పడనేపడదు. ఈ విరోధముతో మేమెన్నాళ్లు నెగ్గగలము. పిఠాపుర మిఁక దిక్కుమాలినది కావలసినదేనా? ఏమిగ్రహచారమిది?—"అనుకొనుచుండెను.

తన భర్తతో నొక్కనితోఁ జెప్పిన నేమి యాపద సంభవించు) యామె తలంచెను. వెంటనే తనచెలిపెట్టినయొట్టు జ్ఞప్తికివచ్చినది. న్ను చంపుకొన్నట్లే"యని రత్తి పలికినది. పాపము దానిమాటయేమి? యినను వెంటనే వేఱొకసమాధానము తోచినది. శత్రులతోఁ జెప్పిన యొట్టు తగులునుగాని మిత్రులతో—అసగా నామగనితోఁ జెప్పుట యొట్టేమిచేయును? అనుకొనియెను. తుదకెట్లో తన భర్తతోఁ జెప్పు కు నిశ్చయించుకొనెను.

జానకీరాముఁ డారాత్రి యెనిమిదిగంటలకు కొలువునుండి యింటికివచ్చెను. మహాలక్ష్మి కీరహస్యమును వెడలఁగ్రక్కవలయునను నొకటే నిరంతరపేక్ష. ఆమె మెదడంతయు నీయాలోచనతోడనే కల్లోలమగుచుండెను.

రాత్రి తొమ్మిది గంటలయినప్పుడు పడకఁజేరిన తరువాత— మహాలక్ష్మి తన మగనితో నీవర్తమానమంతయు నెఱుకపెట్టి,— "నేను నెక్కడనయినను బయల్పఱచిన యెడల నన్నుఁ జంపుకొన్నట్లే యని రత్తి యొట్టుపెట్టినది. మీరెక్కడఁ జెప్పవద్దు." అనియెను.

ఆమాటలు వినునప్పటికి జానకీరాముని స్థితియు, నాకారమును, కంఠస్వరమును ధైర్యములన్నియు భేదించెను. ఆతఁడు—"నిజమేనా!" అని తీవ్రస్వరముతోఁ బ్రశ్నించెను.

మహాలక్ష్మి భయముతో—"నిజమే!" అని పలికెను.

"అట్లు—రత్తి చెప్పినదా?"

"అవును."

"గంగాధరుఁ డట్టిమాటల నుచ్చరించినాఁడా! పిఠాపురమునఁ గులుకుచుండఁ దలఁచినాఁడా! నీలాద్రి రాజుగానుండగా గంగాధరుఁడు రాజగునా! రైతులతో కుక్కవలె వాగుచున్నాఁడు! అది విని తాతకయిన నసాధ్యకార్యమని యెఱుంగఁడని తెలియదా! వెలమవారి నోడింపఁదలఁచుటకు పైపైఁ గలఁదా! ఆ! ఆఁ!! కుత్సితుఁడా! ఎంత పగఁబూనితివిరా!"

జానకీరాముఁ డుగ్రుఁడై మండిపడియెను. ఆతఁడు వేగముగఁ గూర్చుండిన స్థలమునుండి లేచి—"సరే! ఈవార్త యిప్పుడే పాపయ్య దొరవారికి విన్నవింపఁబడును." అనిపలికెను.

మహాలక్ష్మి వణకుచుండెను. ఆమె యేడ్చుచు భర్తపాదముల మీఁదఁబడి—"వద్దు మహారాజా! వద్దు, ఇట్టిపని చేయవలదు. చంద్రి

ఏకటి నంధకారములో నొక వ్యక్తి!—

* "ఎవరువారు!"

"బాబూ! నేను జానకీరాముఁడను."

"నీ విష్టులనే యున్నావేమిరా!"

"నామక్లకోటలకు నానుష్యోంచబంపె వచ్చినాను."

"ఇంకేమాయిన విశేషమున్నదా!"

"బాబూ! వినలేదా! ఘంటానినాదము"

"ఏదేమాయి యుండునో!—"

"దోమాడ రయితుల సమ్మె!!—"

"ఆఁ! ఆఁ—ఏమి?"

పాపయ్యగారు విభ్రాంతి జెందెను—"దోమాడ రయితులసమ్మెయా!" అని యడిగెను.

"చిత్తము మహాప్రభూ!"

"అట్లయిన నీవిక్కడేమి చేయుచున్నావురా!—"

"బాబూ! సేవకుఁడనున్నాఁడు. వారితంత్రములను భేదించుటకు సెలవీయండు—"

"గూఢముగా వారి రహస్యముల నరసివచ్చెదవా!"

"చిత్తము—"

"జాగరూకుఁడవై మసలికొమ్ము."

జానకీరాముఁడు వేగముగా నంధకారమున నటుమను బయలుదేరి గృహాభిముఖుఁడయి పోయెను ఆతని కారాత్రి గంగాధరునిఁ జంపవలయునని యున్నది. ఏవిధము చేతనయినఁ బూర్వవైరానలముం జల్లార్చుకొనవలయునని తలపోతలకు మొదలుపెట్టెను. రైతుల సభలోన దుష్వోత్తుగా దూకివడి గంగాధరుని కుత్తుకయందలి రక్తముం దన ఖడ్గనాగముచే ద్రావింపవలయునని జానకీరాముని యాశయమయియున్నది.

జానకీరాముఁ డంధకారమధ్యమున నడచుచుండెను. వానికన్నులు క్రోధముచే చింతనిప్పులవలె గిఱ్ఱుగిఱ్ఱుఁ దిఱిఁగిపోవుచు మెఱయుచున్నవి. వాని మొగమంతయుఁ గషాయకాంతులచే నిండియున్నది. పరాక్రమోద్రేకమున బాహుమూలము లదరుచున్నవి. అట్టిభయంకరాకారముతో గృహకవాటముం దట్టుచు జానకీరాముఁడు—

"పిల్లా!—పిల్లా!—" అని పిలిచెను.

మహాలక్ష్మి యింకను నిద్రఁ బోవుటలేదు. ఆమె లేచి తలుపు తెఱచెను. ఆతని యాకృతిం జూడఁగా నామెకు భయము గలిగెను. తలుపులు తెఱచి యామె యెడముగా నిలువఁబడియెను. జానకీరాముఁడు—

"పిల్లా! నాపచ్చలబాకు నిటు తెమ్ము. గంగాధరునిఁ జంపుటకు పోవుచున్నాను." అనియెను.

గడగడ వణకుచు మహాలక్ష్మి యాతని పాదముల మీఁదఁబడి— "నాథా! ఈదినము పోవలదు. అష్టమీ దినమున రణమున కేఁగిన నపజయమని పెద్దలు చెప్పుదురు. నాకునయితము శుభశకునములుకాలేదు." అని పలికెను.

జానకీరాముఁడు పెద్దగా నొక్కమాఱు నవ్వెను. అది వెఱ్ఱివాని నవ్వువలె భయంకరముగా నుండెను. ఆహాసమున కామందిరమంతయుఁ బ్రతిధ్వనుల నొసంగెను. ఆనవ్వున కానందించుటకుమాఱు మహాలక్ష్మి భయపడెను.

జానకీరాముఁడు నవ్వుచు—

"పిల్లా! అష్టమి నాకు కష్టముం గూర్చునటే! భ్రష్టా! వదరకు నే నేదినమున గంగారాముని మరణమును మనస్ఫూర్తిగా సంకల్పించు కొంటినో—యాదినమున నట్లె నిరాటంకముగా నది జరిగిపోవలసినదే! నాకష్టమియష్టమి వచ్చునా! ఆడుదాని మాటలనాడక తొలఁగిపొమ్ము" అనియెను

దానికంటెఱును నవ్వి—"వెఱ్ఱి బాగులతనము, వట్టి తెలివితక్కువ తనము, పల్లెటూరిగమాను తనము మన పిక్క—తాఁవు కాఁగ లేని పాపయ్యను, సూరయ్యను యేమో యనుకొందము. దూరపు కొండలు నునుపు" అనిరి.

వ్యవసాయమున మోటవేరిన రయితొకఁడు పెద్దచెవిపోగు(న్నే లాడుచు చేతిదండ గడియము మెఱయుచుండగా—"పాపయ్యనువచ్చి నేను మన్ను సమనాగలితో రెండుచాళ్లు దున్నుమనుము. అప్పు డెవరె క్కువ బలము గలిగినది తెలియును. ఊరక వాగినందువలన ఫలము లేదు. నాల్గు చేలల ధాన్యమును తూర్పారఁ బోయు లేని మొనగాండ్రిందఱు నీదినములలో శూరులే." అనిపలికి మూఁతివిఱచెను.

రైతుల సభాభవన మీవిధమయిన విచిత్రవిస్రంభ సంభాషణమునందు మునిఁగియుండఁగా నొకవ్యక్తి యామందిరముచుట్టును నంధకారమున నే రహస్యముగా సంచరించుచుండెను.

జానకీరాముఁడు రయితుల చర్యలనన్నిఁటిని గనిపెట్టుచుండెను. వానిచేతిలోనున్న పచ్చలబాకు మాటిమాటికిని, గంగాధరుని కొఱకు వెదకుచున్నది. కాని, యచ్చట గంగాధరుఁడు కనఁబడుట లేదు. గంగాధరునికొఱకే జానకీరాముఁడు కనిపెట్టుకొని యున్నాఁడు. కాని, వాని కతివిచిత్రములగు మాటలు వినఁబడుచున్నవి. శిస్తులు మాఫ్యగునను నాశవలన ధనాశాపీడితులగు రయితులు యుక్తాయుక్త విచారణము లేకుండ లేనిపోని కారణములం గల్పించుకొని నీలాద్రిని దూషించుచున్నారు. ఇది జానకీరామునకు దుర్భరముగా నుండెను. ఆహా! ప్రభు విశ్వాసమునందలి తీపి!!—

మూఢులగు రయితుల నొక్క-మాఱు సంహరింపవలయునని యాతఁడొక మాఱూహించెను. కాని, యేమిలాభము! రైతుల నక్రమముగాఁ జంపుట రాజ్యతంత్రజ్ఞుని కార్యముకాదు. రైతులు మోట

వారు—మూర్ఖులు వారల కేమి తెలియును? ఎవ్వరో వైపునకు లాగిన
నా వైపునకు వత్తురు. రాజకీయతంత్రజ్ఞుఁడు రైతులం దన వైపునకు లాగు
కొని తన ప్రయోజనమాత్రమే సంపాదింపవలయును. రైతులం జంపి రాజేమి
చేయవలయును? —

వీరినిదలపోసి—జానకీరాముఁడు గంగాధరునికొఱకుఁ గనిపెట్టుకొనియుండెను. అంధకారమునం దొకఁడొక శిలాప్రతిమవలె వీరయ్యాసామిప్రక్కను నిలువఁబడియుండెను. ఆతని వెనుక రహస్యముగా నెవ్వరో తిరుగుచున్నట్లాతని కనుమానము గలిగెను. వెనుకకుఁ దిరిగి చూచెను; కాని, యెవ్వరును లేరు. సాంద్రమగు నంధకారము మాత్రమంతటను వ్యాపించియుండెను. పదధ్వనియు నస్పష్టముగా నింకను నాతనికి వినఁబడుచుండెను. జానకీరాముఁడు తన యుపస్థానముతోఁ కొన్ని వెనుకకు రెండడుగులు నడచిచూచెను. కాని, యేమియును లేదు.

ఆతని మనస్సంతయు నానాఁడే మోకీడును శంకించుచుండెను. ఎడమకన్నదదర నదరుచు నాతని హృదయము నందశుభశంకం గల్పించుచుండెను.

—"ఛీ!—ఛీ!—భీరులగు వారశుభములను శంకింపక కార్యసాఫల్యమునేముఖ్యమునుగాఁ బరిగణింతురు. నాకిదేమి నెత్తి! ఇప్పుడేమిభీతి?" యని తలపోసి జానకీరాముఁడు నిలువఁబడియెను. ఎంతసేపటికిని గంగాధరుఁడు వచ్చుటలేదు. రైతులను బాధించినచో నాతనియునికియయిన తన కెఱింగింతురని జానకీరాముఁడు తలంచెను. కాని, యింకను దొందరపడఁగూడదని యాతఁడచ్చటనే వేచియుండెను.

ఆసావిడిలోన నింకను రైతులు మాటలాడుకొనుచునే యుండిరి.

వీరయ్య—"గంగాధరుఁడుగారు వచ్చెదనని పలికిరి. ఇంకాను రాలేదు!—" అనియెను.

అదియే తనకవసరమగు సంభాషణమగుటవలన జాగరూకుఁడై జానకీరాముఁడు వినుచుండెను.

"సుబ్బయ్యా! గంగాధరుఁ [illegible] ?"

"ఇప్పుడాయన యెందులకు? [illegible]"

"ఆయన రాకుండ మనసిద్ధాంతము [illegible]. శిస్తు మాఫీ యెవరెవరికో ముందుగ [illegible]"

ఈవిషయములను బయటను [illegible] విడువకుండ నతిజాగరూకతతో వినుచుండెను.

ఆకాలమున నిద్ర నాకాశమునుండి [illegible] నకీరాముఁ డదరిపడి వెనుకకుఁ [illegible]. [illegible] తని పీకఁబట్టుకొని నలిపివేయుచుండెను. [illegible] డాన్యక్తి మొగమువంకఁ జూచి [illegible] యెను. ఆతని శరీరమూపాదమాస్తకముఁ [illegible] టుచుండెను. జానకీరాముఁడు [illegible] యవలయునని తలంచి జానకీరాముఁడు [illegible] కొనుచుఁ బెనఁగులాడఁదొడంగెను. [illegible] బట్టుకొనుటవలన సాధ్యముగాకుండెను. [illegible]

"పాపాత్ముఁడా! గంగాధరుని [illegible] వా! వేఁగునకై వచ్చితివఁటరా! [illegible]!! [illegible] ను స్వర్గమున మాధవరాయనికిఁ [illegible] ం బోడిచెను. జానకీరాముని [illegible] తనికిఁ గ్రోధ మాకాశమంటుచు—[illegible] బాకు నెడమచేత గంగాధరునివంకకు [illegible] ముని చేతులలో బలములేదు. [illegible] ముగా బాధించెను. గంగాధరుఁ డింకొక [illegible] క్రిందఁబడిపోవుచుండిన జానకీరామునిఁ [illegible] తితప్పి భూమిపయిఁ బడిపోయెను.

రాత్రి నీచావుం జూచియుంటిని. నరకప్రాప్తి ధర్మాత్ములు [illegible] నీకా కేలఁ గలుగును. అది కల్గినది మీకు—నరలోకప్రాప్తి [illegible] స్వరూపులగు మీకుఁ గల్గును. నాప్రాణములు పోవుచున్నవని యెరిగి పడకు—రాజుకొఱకు నాజీవితములు సార్థక్యముం జెందినవని నాకానందముగనే యున్నది. నాకు నరకమున్నటికిని రాదు. నేను [illegible] బ్రదికిననాఁడనే—కాని, నీవో—పాపి పేతకావు [illegible] "పాపి వీఁడను దుష్కీర్తిం గాంచుచు బ్రదికియుఁ [illegible] దువు. అయినను నీబ్రదుకు యాత్ర ముక్తి [illegible]—[illegible] నీకొంతుకకోయడా! హా హా హత్యోష్మ! ప్రాణములు [illegible] నారాయణ—నారాయణ—"

తరువాత జానకీరాముని జీవితపు శేషములు శరీరమును వదలిపోయెను.

గంగాధరుఁడు రయితులం జూచి—

"అల్లత్రి చేయవలదు. ఎవ్వరు నెఱుఁగకుండ నీని [illegible] దఱుగకొనిపోయి పాపయ్య బస ద్వారమునకు [illegible] శరీరము o బూడ్చి వేయుఁడు—నాకు ముఖ్యల పనులున్నవి. [illegible] నిద్రింపవలెను."

రైతులాతని యనుజ్ఞ నిరసావహించిరి. గంగాధరుఁడు [illegible] విశ్రమించుటకయి వెడలిపోయెను.

---

౧౩ వ ప్రకరణము.

వేయు—పడకేలు.

తెలతెలవారునప్పటికి మఱునాఁడు దోమాపగ్రామము [illegible] చ్ఛటఁ జూచినను జానకీరాము నెవ్వరో హత్యచేసి పాపయ్యగారి ద్వారమునకుఁ గట్టిరని యనుకొనుచుండెను. గ్రామమంతయుఁ గలగిపోయెను.

అందఱును పాపయ్యగారి గృహముకడ గుమిగూడియుండిరి. శరీర మె వ్వరికిని గనుపడ లేదు. జానకీరాముని భార్యయగు మహాలక్ష్మి నెత్తి యు మోదుకొనుచు నేడ్చుచు వచ్చుటకువచ్చి యేడ్వఁదొడంగెను. దాని నెవ్వ రోదార్చువారు?—

పాపయ్య సూరయ్యగార్లు ముక్కులపై వ్రేళ్లిడుకొనియ చేతన ప్రతిమలవలెనె నిలచిపోయిరి. వారికి జఱిగిన చిత్రకార్యము లన్నియు జ్ఞాపకమయ్యెను. ఇది దోమాడ రయితుల కార్యమేయని తెలిసికొనియుఁ జేయుటకు వారప్పటి కేమియును లేక వారి సాహసమున కాశ్చర్యపడు చుఁ జింతింపఁ దొడంగిరి.

“సన్యస్యగాత్రస్య శిరఃప్రధానం॥” అనునట్లు—శరీరము గా న్పింపకున్నను జానకీరాముని శిరస్సాదినమున దహనము చేయఁబడియె ను. నీలాంద్రినాయఁడు సయుత మాదినమున దోమాడగ్రామము ప్రవేశించి యూరిపెద్దలుంగని మిగుల నాశ్చర్య కలితుఁడయ్యెను. సాయంత్రము నాలుగుగంటలయిన తరువాత మహాలక్ష్మికి మనోవ్యథ నెమ్మదించి నీలాంద్రియును, పాపయ్య, సూరయ్యలును వికలతనందిన హృదయములతోడ మందిరాంతర్భాగమునఁ గూర్చుండి యాలోచింప దొడఁగిరి.

సూరయ్య పాపయ్యను, నీలాంద్రినిఁ డిలకించి—

“మనమింకను సహించి యుండఁగూడదు; కార్యము లతిభయం కరములుగా జరిగిపోవుచున్నను మనమేమియుఁ జేయలేక కూర్చుంటిమి. కడపటికిని గంగాధరుఁడు తనపాపము నేవిధముగా నెగ్గించు కొనునో నాఁడే చూచెదను. ఇట్టి ఘోరకార్యము నాచరించిన దోమాడ రైతు లను వెంటనేపట్టి పాలింపనైతిమే యను విచారమున నాహృదయము భగ్గుభగ్గున మండిపోవుచున్నది. మనము వీరికిఁ బ్రాయశ్చిత్తమొనరిం పఁ గలుగుట యెప్పుడు?—జానకీరాముఁ డెన్నిదినములనుండియో సం

తరువాత పాపయ్య నీలాద్రిరాయని వంకఁజూచి—"మహాప్రభూ! పదివేల సైన్యమని చెప్పుచున్నాఁడు. ఒక భయంకర రణము జరుగుననియే తోఁచుచున్నది. ఇఁక నిద్రపోవరాదు; మనకడ వేయి సైన్యమేయున్న యధైర్యమే మాత్రము బూనఁగూడదు. చేయవలసిన పనుల నేకము లున్నవి; రైతులు వీరి నాధారముఁ జేసికొనియే గంగాధరుని ప్రోత్సాహమునఁ బితూరిచేయుచున్నారని నాకుఁదోఁచుచున్నది. తిరుగఁబడిన రైతులను మనము బాధించినచో సహాయముగావచ్చి యుద్ధమునకు దిగుటకే యీసైన్యము వచ్చినది; చూతముగాక! మన మీరాత్రి మేల మిన్నకుండవలయును? సైన్యములం దగినస్థితిలో నుంచుకొని జమాబంది ప్రారంభింపవలయును. అనేక గ్రామములలో నీలాద్రియు, వివవసర్సయ్యయు శిస్తులను వసూలుచేసిరని తెలియుచున్నది. ఇఁక మిన్నకున్నచో రాజ్యమొక క్షణములో పాడగును. శౌర్యము ం జూచెదరుగాక!—

"... ... ..." అనిపలికెను.

సూరయ్యగారాపలుకులను విని భీతిఁజెందెను. అప్రయత్నముగా పాపయ్యగారి నోట.

"... ... ..."

అనియశ్లీలవాక్యమును వెలువడెను. ముందేమిజరుగునోయని యాతనికిఁదోఁచినను యిట్టిసమయమునందేమియు ననరాదని మిన్నకుండెను.

---

౧౯ వ ప్రకరణము.

1. హోమాడయుద్ధము.

పరమపవిత్రమగు నేకాదశిదినము ప్రవేశించి మెల్లగా నడచి పోవుచుండెను. "సురాసురులు సముద్రమును మథించినప్పుడీయేకాదశి క్షీరసాగరమధ్యమున సంజనితమయియుండెను. ఏకాదశి హరివాసరము

విష్ణుప్రీతికరమయినది. ఏకాదశినాఁడు మరణించినవారికిఁ బరమపదమని పెద్దలు చెప్పుదురు. కాని, అట్టిభాగ్య మెంతటివారికో కాని కలుగదు.”

అనితలంచుచుఁ బ్రాతఃకాలముననే పాపయ్యగారు శయ్యనుండి లేచి యఱచేత “శ్రీ” యని వ్రేలితో వ్రాసి కన్నులకద్దుకొని బయటకు వచ్చెను.

ఎనిమిది గంటలయిన తరువాత దోమాడపురము చుట్టును పదివేలసైన్యములు విడిసియున్నవని వార్త తెలసెను; కాని, పాపయ్యగారు దాని నేమియు లక్ష్యము చేయనక్కఱలేదనియును జమాబంది ప్రారంభింపవలసినదనియు నాజ్ఞయిచ్చి సైన్యములనన్నిఁటిని సిద్ధముగానుంచి బారులుతీర్చి జమాబంది శాలచుట్టును నిలపియుంచెను. దండోరావాయించువాఁడు రైతులనందఱ నాహ్వానించుచుండెను. గ్రామ మంతయు నొకానొకయుత్సవమువలె నుండెను. జమాబంది శాలలోన నీలాద్రిరాజును, పాపయ్యయు, సూరయ్యయును, కోటగిరి పెదవేంకయ్య, చిన్నవేంకయ్యయును, యెనిపాలెపుదొరలును మఱియు ననేక వెలమవీరులు మూర్తీభవించిన శౌర్యమూర్తులగతి నాసీనులయి యుండిరి.

వీరయ్య ప్రభృతులందఱు నుదయముననే బయలుదేఱిపోయి గమళ్లచంద్రిగాని పైఁ బడిరి. వాఁడును వారికిఁ గుత్తుకలఁబంటి కల్లుఁ బోసి పంపెను. ఒడలెఱుంగనిస్థితిలో చేత దుడ్డుఁగఱ్ఱలఁబట్టుకొని మోటతనమునఁ బేరెక్కిన యారైతులు తమయిష్టమువచ్చినట్లు పేలుచు వచ్చి శాలలో వఱుసగాఁ గూర్చుండిరి.

వారిస్థితిగతులం గనిపెట్టి పాపయ్య సైన్యము నతిజాగ్రత్తగా నుండవలసినదని యాజ్ఞ యొసంగెను. రైతులకొడలు తెలియుట లేదు.

ఒక—నారాయుఁడూ! లెక్క యేమయినఁ దెచ్చితివా!

నారా—మనకొకడి లెక్క యుండినఁగదా లెక్క తెచ్చుటకు? ఏపద్ధతి మనము లెక్కచెల్లింపకున్న మనల నేమిచేయును?

వేఱొకఁడు—నీలాద్రిరాజుగారికి కోపము వచ్చును. సభలోన పభ్రింశపు మాటలాడకు—

ఇంకొకఁడు—వానికి మర్యాదలు తెలియవు; ఉండుండరా! రాజుగారికి కోపమువచ్చును.

అనిపంకి—ముందునకువచ్చి నీలాద్రినిఁజూచి పడిపడి దండములు పెట్టెను—"బాబూ! వెఱ్ఱిముండకొడుకు! తెలియక మిమ్ము తులువ యన్నాఁడు! కోపపడక రక్షింపవలెను." అనిపలికెను.

ఒకభటుఁడు వానిని తనకఱ్ఱతో వెనుకకు నెట్టి, "ఊరకుండుము; నప్పుపట్టు— వెఱ్ఱిమాటలాడకు." అనియెను.

తాగి తూలుచున్న యారైతు భటుఁడు త్రోయుటతోడనే వెనుకకుఁ బడిపోయెను. దానిం జూచినతోడనే వీరయ్య కోపముతో లేచెను; వాఁడాసమయమునకే కనిపెట్టుకొని యుండెను. ఆత్రోసిన భటునిఁజూచి దొంగముండకొడుకా! నీవెవ్వఁడవురా! మాబావను త్రోసివేయఁ గలవాఁడవు నీవేనా! ఇప్పుడు నీ తాతతోఁ జెప్పికొనుము." అని పలికి తనచేతి దుడ్డుకఱ్ఱతో వానినెత్తిపై నొక్కపెట్టుఁబెట్టెను. తోడనే భటుఁడు స్మృతిలేకుండ నేలపైఁ బడిపోయెను.

ఆంధ్రదేశమునందలి శాంతజ్యోతి గప్పున నారిపోయినది. సభలో నున్నవారందఱు నొక్కమాఱుగ లేచి నిలువఁబడి కత్తులనుదూసిరి. పాపయ్య వానిని వారించి భటులకు వారింబట్టి కట్టవలసినదని యన్నాజ్ఞ నొసంగెను. రైతులందఱును లాటీల నెత్తిరి. ఒక్కక్షణములో రైతులకును భటులకును గలకలమగు సంకులసమరము ప్రారంభమయ్యెను. తళతళమని కత్తులు మెఱపులవలె మెఱసిపోవుచుండెను; దడదడ రైతుల మోటులాటీలు భటుల తలలపైఁ దగులుచుండెను. ఒక్కటే కోలాహలము దిశలమాఱుమ్రోగెను. వీరయ్యచే నియమింపఁబడిన రామన్న పోరాజ్ఞసూచకమగు కొమ్మును చేతఁబూని యవిరళముగ నూదఁదొడం

గెను. దానియర్థమును దెలిసికొని పాపయ్య యొక్కమారుగా—నొక
ఉరుకును బ్రోత్సాహములు పలికి—

“పదివేలసైన్యముతోడ వేయిమంది యుద్ధము చేయువారలు మన
రెండు—రెండు—కత్తులను దూయుడు—అప్రమత్తులుగనుండు—సిద్ధము
గా నుండుడు.” అనిపలికెను.

అందఱు నొక్కమారు రైతులపై బడిరి. అందొక్క పిరమ్మ
దక్క తక్కిన రైతులందఱు ననతికాలములోననే భూశాయులుగా బడి
యయిరి. వీరయ్యయు గొంతతడవు పెనగులాడి యసంఖ్యాకులగు నా
వీరులనడుమ విగత ప్రాణుడై పడిపోయెను.

రామన్న సంకులమగు నీసమయమును జూచి పీనప్రియముగా సన
కొమ్ము నూదుచుండెను. దూరమునందాతని కేకలుగా బసువన్నకొ
నివచ్చు గంగాధరుని యపారదశసహస్ర సైనికసమూహము దృగ్గోచర
మయ్యెను. సైన్యములంజూచి యానందపరవశుడై రామన్న—“గంగను
రెండు సర్వనాశనమగుచున్నది.” అని కేకలువేసెను. కాని, యాయు
త్తరక్షణముననే రామన్న శిరముపై నొక్కకత్తిదెబ్బ బడిపోయెను. రా
మన్న యిక లేడు. ఆమరునిమిషముననే రామన్న సేనలను గంగాధరుని
సైనికాశ్వముల ఖురాఘాతములచే భూపరాగమును లేచెను భూమి కదనభూ
మగుట స్పష్టపడుచెను.

రెండుసైన్యములకును దోమాఢసన్న సంకులయుద్ధము ప్రారంభ
మైను. రణమారంభమయినది. ఇరునాగులవారును చండ ఖడ్గాయుధము
లను ధరించి హోరాహోరిని బోరాడ జొచ్చిరి. తళతళమను ఖడ్గ
కాంతులు కన్నులను మిఱుమిట్లు గొలుపుచుండెను. భయంకరములగు
వీరవరుల గర్జాసినదంబులు చెవులను జెవుడుపడ జేయుచుండెను. అ
ఖండమగు రక్తప్రవాహము భూపరాగమునంగలసి నల్లగా బ్రవహిం
ప దొడంగెను. ఎక్కడజూచిన నశ్వముల హేషారావములే— ఖు

మున కేబదిమంది వీరులను హతమార్చుచుండిరి. ఏవెలమవీరుని ముఖముం బరికించినను గంభీరభీషణాకారమునే ధరించియుండెను. నాగశరీరమానందరి రోమములన్నియును గగుర్పొడిచియున్నవి. రోషముచేతను తీవ్రమగు రణోత్సాహముచేతను హృదయములన్నియు నుప్పొంగియున్నవి. ముఖమంతయును సంతికన్న దీవ్రముగాఁ గన్నులును నెఱ్ఱబడిపోయి యున్నవి. వారు రక్తమునందే స్నానమాచరించుచును రక్తపానముం జేయుచుండిరి. చూపరకు జీవరక్తశికలములేవో గగనగామును భీకరముగా సంచరించుచు వీరవిహారము సలుపుచున్నట్లు తోఁచుచుండెను. వారిఖడ్గములు కాలసర్పములవలె నాలుకలు జూపుచుఁ గనుపడిన శత్రువునెల్ల నాహారముగాఁ దనకడాశముసఁ బట్టిచు కొనుచుండెను; శాత్రవసైన్యమును మహావాయువువలె నంచలించిపోవుచుండెను. ఒకానొక భీకరదివ్యకాంతి యాసైన్యము నంతవ్వాను సముద్దీపితముగుచుండెను.

పాపయ్య వీరాధివీరుఁడు. సమున్నత శరీరుఁడు. ఆతఁడున్నతనుమగు నున్నతాజానేయము నధిష్టించి బలిష్టమగు తనయుక్తమునకిరవాలమును దక్షిణహస్తమునందాల్చి యతిచతురతతోఁడ శత్రుసైనికుల ఖడ్గఘాతములు తనవంకకు రాకుండఁ గాచుకొనుచు ననితరలభ్యమగు తన ప్రశేషఖడ్గసాధనపరిశ్రమ నెల్లరకుఁ దేటపడునట్లొక్క కత్తివిసరున నాఁక నున్నవారిందఱను కృతాంతనిశాంతమునఁ బ్రతికాపులుగా పంపు నట్లొనరించుచుండెను. ఎచ్చట శత్రువులు గుములుగాఁ జేరియుందురో యచ్చట పాపయ్య ప్రత్యక్షమగుచుండెను. ఆయుద్ధరంగమునందే యాస్థల మరిశూన్యమగుచుండెను. ఈపథమైన సంతులరణకార్యమున మునింగి పాపయ్యగారు రెడితెరిపిలేకుండ నుండెను.

అన్నగారి కేవిధమునఁ దీసిపోవని సూరయ్యగారి కారణమొక యాటపలెనుండెను. ఆతఁడు శత్రువుల శిరములతోఁడఁ దనఖడ్గసాధన

సహాయమున బంతులాడుటకుఁ బ్రారంభించెను. అతఁడు వేయికన్నులతోఁ దన మట్టును బరికించుచు నడ్డమువచ్చిన శాత్రవుల నతిచాతుర్యమునఁ గన్నుమూసి తెఱచునంతలో దునుమాడుచు సంహరించిన కొలఁదియు సంహరింపవలయునను మహోత్సాహము రెట్టింప ముందునకుఁ బోవుచు రణమూర్తిమన్నఁడయి యుండెను.

ఎవరికెవ్వరు లోకువకాకను తీసిపోవుట లేదు. ద్వాదశాదిత్యులును నొక్కమారుదయించినవిధమున ద్వాదశవీరులు సహస్రసైన్యములం బరిమార్చుచుండిరి. కోటగిరి వేంకయ్య సోదరులు రామలక్ష్మణులు రాక్షసుల సంహారమొందించిన విధమున యుద్ధము చేయుచుండిరి. వేయేల? ఏవెలమవీరునిం దిలకించినను నట్టివిధముగనే యుండెను. ఈతఁడు పాపయ్య; ఈతఁడు సూరయ్య; ఈతఁడు సామాన్యయోధ—ఈతఁడసాధారణయోధ; యనుట తారతమ్య మెవ్వరికిని దోచుట లేదు—అందఱును వీరులే—వీరరసప్రధానమగు వెలమకులమునఁ బుట్టి—వీరుఁడుకాని యొకభీరువుఁ డేప్రపంచమునఁ బ్రళయము వచ్చునంతవఱకు గలుగఁబోవఁడు.

రాజుగారు నీలాద్రి పంచకల్యాణచిహ్నములుగల దివ్యాశ్వము నారోహించి రణరంగమునందెల్లఁ దిరుగుచుండెను. వీరాగ్రవీరులగు తన వెలమలనందఱ నట్టిస్థితిలోఁ దిలకించుటంజూచిన నీలాద్రిరాయని హృదయమంతయును నానందవీరరసముద్వేలిత మయ్యెను. తన వెలమవీరులంజూచుకొని యూహాతీతమగు గర్వముం బొందెను. అతఁడు వీరుల నట నటఁ బ్రోత్సాహించుచు—

"హరహర, మహాదేవ!—" ధ్వానములం గావించుచుండెను—

దీనినంతయుంజూచుచు గంగాధరుఁడు సహింపఁజాలక పోయెను. పంద్రెండుగంటలగునప్పటికే పదివేలసైన్యముల నైదువేలు నాశనమయిపోయెను. వెలమల వేయిమందిలో నైదువందలు మృతులయిరి. ఏ

మిశౌర్యమిది! ఏమి సాహసము! ఎంత చిత్రము! పదిమందికొక వెలసు వీరుఁడా హతమగుట? —

గంగాధరుఁడు రోషపూరితమగు హృదయముతోఁ గత్తిని ఝళిళిపించుచు పాపయ్యవంకకుఁ దన యశ్వమును నడిపింపఁ బోవంగెను. గంగాధరుఁడు పాపయ్యతోఁడ రణమాచరించి యొక క్షణమునను నిలువఁజాలనివాఁడు. ఆతఁడొకానొక హృదయరోగ్రీకముం బట్టఁజాలక రణమునకుఱుకుచున్నవాఁడు. కాని, పాపయ్యచేతి సేఁకిబలియగును. ఆవల రాజ్యతంత్ర మెవ్వరికిఁ గావలయును. కథానాయకుఁడే గతించిన వెనుక నిఁక కథలోని రసమేమియుండును. కాని, దీనినంతను గంగాధరుఁ డాలోచింపలేదు. అశ్వము నొకమాఱుడాయించి దానిని పాపయ్యవంకకు మఱలించెను.

దీనినంతను నొక మహావీరుఁడు చూచుచుండెను. ఆతఁడు నిదానము గలవాఁడు. విరవ రాఘునరసయ్య తనయశ్వమును గూర్చుండి తీవ్రముగా నొడలు తెలియనికతేఁ బరుగిడు గంగాధరునిఁ గాంచెను. ఆతని సన్నాహమును గుర్తెఱింగి యశ్వమున కడ్డమువచ్చెను.

“గంగాధరా! నిలు నిలు!”మని కేకవెట్టెను.

గంగాధరుఁడు నరసయ్యంగని యొక్క క్షణము నిలచెను.

నర—నీకిదియేమివెఱ్ఱి? పాపయ్యనే తాఁకఁబోవుచుంటివా! వలదు; నీవాతని కత్తి కాహారమగుటయే ఫలితమగును సుమా! —

గంగాధరుఁడు ద్రేకముతో నుండెను. నరసయ్యచేతిని విడిపించుకొని యాతఁడు—

“అయిన నగునునుగాక! నరసయ్యా! నన్నువదలుము. ఇఁకసహింపఁజాలను; సహింపను; ఐదువేలసైన్య మైనవందలచే మూఁడుగంటలలో హతమగుట మనకెంత యవమానకరమో యూహింపఁజాలక పోయితివా! ఇంతకన్నను మనమందఱుఁ గాజులు తొడుగరాదా! పాపయ్యం

ను దమ కిత్తులను గౌరవార్థముగా నాడించుకొని యొకరినొకరు దర్శించుకొనిరి. ఆవీరులిద్దఱును నొకటే శరీరోన్నతిం గలిగియుండిరి. ఒక్కటే గాంభీర్యము. ఒకటే తేజము. ఒక్కటే పౌరుషము. ఇద్దఱును వెలమ లే-ఇద్దఱు నేకవంశసంభూతులే-బాంధవ్యమా! అన్నదమ్ములగుదురు.

ఇద్దఱి యశ్వములు నొకమాఱుగా సకిలించుచును సఖీముఖముగా నిలచియున్నవి. వారిద్దఱు నొకరిచేయి నొకరశ్వములనుండియే గ్రహించి గౌరవార్థముగా నభివందన మాచరించుకొనిరి; వారిఱువురి ముఖమండలములును నానందమును సూచించుచుండెను. ఎన్నియో దినముల కాబాల్యస్నేహితులు తిరిగి యారణరంగమధ్యము నందట్టి స్థితిలోఁ గలసికొనిరి. ఆసమయమున నయితము వారి హృదయములయందుఁ బవిత్రమగు బాల్యస్నేహానందము తాండవించుచుండెను. నరసయ్య పాపయ్యల యావాత్సల్యసూచకదృష్టులకు సైన్యమంతయు నిమగ్నమయ్యెను. ఒక్క క్షణము యుద్ధరంగము సర్వమును [illegible] నిలచియుండెను.

నరసయ్య పాపయ్యం జూచి—

"పాపయ్యా! ఎన్నినాళ్లకుఁ గలసికొంటిమి." అనియెను.

నర.—అవును—నాకీదినమున మనచిన్ననాఁటి చర్యలన్నియును జ్ఞప్తికి వచ్చుచున్నవి. చిన్నతనమున మనమెంత యానందముతో నుంటిమి. ఎన్నడయినను మనమొక్కప్పుడీవిధముగా రణరంగమునందు సుఖుల మగుదుమని తలంచితిమా!—

పాప—నరసయ్యా! దైవయోగమెట్లుండునో యెవ్వరు చెప్పఁగలరు? ఏవేళకు భగవంతుఁ డెట్లాలోచించునో తెలుపనయిన లేము...

అయిననే యుద్ధమున దిగుదము.—

నర—నీయిష్టము—

పాప—కాదు, కాదు: నీకేది యిష్టమో నాకు నదియేయిష్టము.

నర — మనకు చిన్నతనమున బాణాకఱ్ఱ త్రిప్పుటయందును, ఒ
ళ్లెపు సాము నందును నెక్కువ యిష్టముగానుండెను. దానినే విశేషము
గా మన మభ్యాసము చేసియుంటిమి. నేడు నదియే కావింతము—
ఏమయిన నేమి? —

పాపయ్యయును సమ్మతించి సైనికులంజూచి మీరందఱును దూ
రముగాఁ బోయి రణము నరయింపుడు. మేమిద్దఱమే యిచ్చట వేడుకతోర
ణము నరయింతుము." అని యాజ్ఞాపించెను. తోడనే సైనికులందఱును దూ
రముగా వెడలిపోయిరి. పాపయ్య నరసయ్యలు నిలువఁబడిన స్థలమునం
దలి — పచ్చలు పసయుగుల్మముల నెమ్ములుఁ దీసివేయింపఁబడి స్థలము
శుభ్రపఱుపఁబడెను. అనిబలిద్దఱు నశ్వములనుండి దిగిరి.

ఆజానుబాహులుగు నాయిద్దఱు వీరులును మిసమిసలాడుచున్న
సూక్ష్మధారకల పంటెపు వ్రేని కోలబాణములను మెలివెట్టి చెఱియొకకుం
తమునుఁ జేతఁబూని నిలువఁబడిరి. పాపయ్యగారును నరసయ్యయు నా
కుంతములను నేలపైగ్రుచ్చి—వానిపై తమ గడ్డములనాని నిలువఁబడి
యుండిరి. వారిద్దఱు యచలురయి యుండిరి. ఇద్దఱును మాటలాడుటలే
దు—ఇద్దఱును చలించుటలేదు. చేయియయినం గదలించుటలేదు—
వారి దృష్టులును నన్యోన్యసంకలనము నందియుండెను. అవి వీరరసము
ను స్వీకరించుటలేదు. అంతటి మహాభయంకర రణరంగమధ్యము
న నయ్యిరువురి దృష్టిజాలములు, శాంతరసమును, దీర్ఘాలోచనమును
సూచించుచుండెను.

వారిరువురును చిన్ననాఁడనన్యోన్య స్నేహబద్ధులయి యుండిరి.
ఒకచో విద్యాభ్యాసము చేసినవారు—ఒక్కచోఁ దిరిగినవారు—ఒక
టే మనస్సుగలవారు—గౌరవనీయులగు పెద్దమనుష్యులు—మహాత్మా
కాంక్షులు; ఏకసంతోషము సందుదయించిన మనుజులు; కాలమాహాత్మ్య
ముచే నాఁడిట్టి పోరాటమునకుఁ గడంగుకొనఁ నవసరమువచ్చినది. ఇట్టిపి

పరీత విచారమే మాయిద్దఱివీరుల హృదయములయందు నొక్కమాఱుగ వచ్చి యాక్రమించెను. రణరంగమంతయు నిశ్శబ్దముగా నుండెను. అందఱు నీవంకకే చూచుచుండిరి. ఎవ్వరును యుద్ధమొనరించుటలేదు. ఆవిధముగఁ బ్రశాంతస్థితిలో నొకపావుగంట గడచిపోయెను.

అప్పుడు పాపయ్యగారొక దీర్ఘముగు నుచ్ఛ్వాసము విడిచి—

"నరసయ్యా! లెమ్ము—ఇప్పుడు విచారించినందువలన నేలాభము లేదు. ఎట్లో యుద్ధము సిద్ధమయినది—విచారించుట కిప్పు డది కాదు. మనమిప్పుడు వెనుదీసినచో ననేకకల్లోలములు పుట్టెను—నాటికి మనము కారకుల మగుదుము—ఎప్పుడయిన నీశరీరములు పోవలసినవే—మన బొబ్బిలి వారందఱు చచ్చియుఁ గీర్తిఁ జెందవలదా!—అట్టి కీర్తియే మనకును రాఁగలదు—పూర్వ మీవిశ్వంభరయందు నీవిశ్వమును బరిపాలించినవారు నాశనము గాకుండ నిలచిరా!—

"శా. కారేరాజులు రాజ్యముల్ గలుగవే ? గర్వోన్నతింబొందరే
వారేరీ సిరిమూఁటఁగట్టుకొని పో ? వంజాలిరే భూమిపైఁ
బేరైనం గలదే శిబిప్రముఖులుం ? బ్రీతిన్ యశఃకాములై
యీరే కోర్కులు వారలన్ మఱచిరే ? యిక్కాలమున్ భార్గవా.
(భాగవతము.)

అను పలుకు వినవా! యశమే సర్వశ్రేయములును—యశమునకన్న ప్రాణికి మిగులు ధనము లేదు—కనుక యశోవాంఛంబూని మన శౌర్యముఁజూపి నేడు నీవో నేనో కీర్తిసందవలయును." అనియెను.

నర—అవునవును; అదిగాక—మనకు పవిత్రమగుదినము రణమునకై నేఁడు లభించినది. నేఁడేకాదశి. హరికి ప్రీతికరమగు వాసరము. నేఁడెవ్వరుమరణించినను పరమపదలాభము గలుగును. పాపయ్యా! కొంతతడవు మనచిన్ననాఁటి మాటల నాడుకొని మఱి రణమునందడుగు పెట్టుదము. ఎన్నియో దినములయిన తరువాత నాఁటికి నేఁడేకదా

తరువాత పాపయ్య నరసయ్యలు బినోకీ యను సాధనముం బ్రారంభించిరి. విచిత్రముగా వారియుపురును గావించునేర్పు—తప్పుకొనుట తిరిగిపజ్జృంభించుట చూడసొంపయి యుండెను. సైనికులందఱును వారి యుపురిం జూచుటలోని మగ్నులయియుండి యితరమును మఱచియుండిరి. కొంతసేపటికి నొకరినొకరు సాఖ్యముగాఁ యిద్దఱును యుద్ధమును నిలిపివైచి—యొకరినొకరు మెచ్చుకొనిరి.

పాప—నరసయ్యా! గంగాధరుఁడే యుద్ధమునఁ బ్రతివీరుఁడయి యుండినచో నేనడుగు పెట్టియుండను. నేను వెనుక నొకమాఱు నీలాద్రిఁజూచి—"మహారాజా! గంగాధరునితో యుద్ధ మొనరించిన మన కవమాన" మని పలికియుంటిని. వీరుఁడగు వానికిఁ బ్రతివీరుఁడు సమానుఁడయిననే కాని, రణోత్సాహము కలుగదు. నీవు యుద్ధమునకు వత్తువని తెలిసిన తరువాత మాత్రమే రణమున నాకభిలాషకలిగి వచ్చితిని.

నర—అవును. ప్రతివీరునిఁ బట్టియే వీరునకు గౌరవాగౌరవములు గలుగును. రావణునిఁ బట్టియే రామునకు గౌరవము—రావణుని వంటి శత్రువు లేకపోయినచో శ్రీరామున కేమి గౌరవముండును?—దుర్యోధనునివంటి యభిమాని ధర్మరాజునకు శత్రువుఁడయి నిలుచుటచేత నే ద్వైపాయనహ్రద సమీపమున గదా యుద్ధమునకు మీయైదుగురిలో నీయిచ్చవచ్చినవాని నేరుకొమ్మని ధర్మరాజు దుర్యోధనునితోఁ బలికియున్నాఁడు. దుర్యోధనుఁ డప్పుడు నకులునో సహదేవునో కోరుకొనినచో ధర్మరాజు గతియేమి కావలయును? కాని, యాసందర్భమున దుర్యోధనుఁడు తన యభిమానగుణమగు నభిమానముం బరిత్యజించుకొని యట్లు పలుకఁజాలఁడని ధర్మరాజు బాగుగా నెఱుంగును. అట్టివిశ్వాసముం గలిగించినవాఁడే యుత్తమశత్రువు. శత్రువునందు గుణమున్నచో తానానందింపవలయును. వీరున కట్టి శత్రువు లభించుటకన్న నానందము లేదు. వానిచేతఁ జచ్చినను పరమసుఖమే!—

పాప—నరసయ్యా! చక్కని పరమార్థముం జెప్పితివి సరియే—ప్రొద్దిప్పటికి మూడుజాములు దాటినది. మన రణఫలిత మేమగునో యని సైనికులు వెలిగంది మనవంకకే చెప్పవాల్పకుండఁ జూచుచున్నారు. కావున, మనము జాగుసేయుట యుక్తముకాదు. రణమున కిఁక దిగుదము రమ్ము. ఎవ్వరో యొకరు చావవలయును గదా! ఇఁక నేటికిఁ జాగు?

నర—పాపయ్యా! స్నేహితుఁడనని కనికరింతువు సుమా! రణమున దయచూపుట యుక్తము కాదు.

పాప—రాజభక్తికి స్నేహ మడ్డురాదు. మనయాత్మల కీయుద్ధముతోడ పరమేశ్వరుఁడు పరమశాంతిఁ గూర్చుఁగాక!—

ఇద్దఱు నొక్కమాఱు కన్నులు మొగిడ్చి యీశ్వరధ్యానముం గావించుకొనిరి. తరువాత—రణదుందుభులను వేగముగా మ్రోయింపవలసినదని యనుజ్ఞ యిచ్చిరి. వారి కభిమానమగు గడకత్తి యుద్ధమొనరింపఁ దలఁపోసి యిద్దఱును గడకత్తులను చేఁబూని రణమొనరింపఁ దొడంగిరి. నిశ్శబ్దముగా నూపిరియయిన విడువకుండ సైనికులందఱును వెఱఁగుపడి చూచుచుండిరి. ఆచాతుర్యము—ఆయుక్తి—ఆప్రతియుక్తి—ఆశక్తి—వర్ణనాతీతములయి యుండెను. అట్టి సాముగరిడీలు నేర్చిన వీరు లిఁకముం దెన్నఁడును జనింపఁబోవరనియును, వీరరసప్రధానములగు హైందవయుద్ధసాధనకళలకిదే తుదయనియు నందఱుం దలపోసి యేవేళ నెవ్వరికపాయము గలుగునో నిర్ణయింపలేకుండిరి. "ఇదె వచ్చె పాపయ్యా కాచుకొను" మని నరసయ్య పలుక—"ఇదె నీవేటు తప్పినది; దీనిం గాచుకొనుము నరసయ్యా!" యని పాపయ్య పల్కుచుండెను.

సైనికులందఱును—"భళీ నరసయ్యా!" యని యొకమాఱును "భళీ పాపయ్యా!" యని వేఱొకమాఱును బలుకుచుండిరి.

క్రమ క్రమముగా రణము ముదిరిపోవుచుండెను. ఆయిఱువుర ప్రత్యాదమనములను వినోదము విచిత్రమయిపోయి రోషోత్సాహములు

నెలకొనియెను. రణము తీక్ష్ణయించెను. ఎడతెరిపి లేనివిధముగా భయంకర యుద్ధమాచరించుచుండిరి. ఇద్దఱి శరీరములందు నేమాత్రమును జెమట చెదరలేదు. వారిద్దఱును సమానమయిన వీరులయినందున ముక్కుపై వ్రేలిడుకొనని మనుష్యుఁ డచ్చట నెవ్వఁడును లేకుండఁజేసిరి.

నాల్గుగంటల కాలమయ్యెను. ఆవీరు లిద్దఱి చరమకాలము సమాసన్నమయినందున భీకరముగా వారిద్దఱు నొకని నొక రేకకాలమున కుంతములచేఁ బొడుచుకొని రణభూమి నలంకరించిరి. రణరంగమంతయు—"హా! హా!" కారములతో నిండిపోయెను. భూమిపైఁ బడినట్టి యీ మహావీరులిద్దఱును నొకక్షణకాల మొకరి నొకరు చూచుకొని స్వర్గయాత్రాప్రయాణ సన్నాహమును దృష్టిమాత్రముననే గావించుకొనిరి. తరువాత నింకొక నిముసము చరమకాలమునందలి దైవప్రార్థనమున మునింగియుండి వీరిజీవితము లాయుత్తరక్షణముననే శరీరములను వదలి యాయేకాదశి పుణ్యవాసరమున నాదిత్యమండలాభిముఖము లయి పోయెను.

ఆంధ్రదేశ మిద్దఱు మహావీరులం గోలుపోయెను! —సైనికు లందఱును గోలాహలపూర్ణములగు దుఃఖస్వనములతోడ—వారి శరీరముల కడకువచ్చిపడిరి.

---

౧౭ వ ప్రకరణము.

—:-(0)-:—

సూరయ్య హత్య; యుద్ధాంతము.

నరసయ్య యెదుట సూరయ్యనుఁ జంపుదునని ప్రతిజ్ఞంబూని గంగాధరుఁడు తన యశ్వము నాతని వంకకు మరలించెను. సూరయ్యను జూచి గంగాధరుఁడు భీకరముగా సింహనాదముం జేసి రణమునకుఁ బిలిచెను. సూరయ్య గంగాధరుఁడు తనపై కత్తి విచ్చుటం దలంచుకొని యది యితరుల ప్రోత్సాహమయియుండునని తలపోసి యాతనింజూచి

నిర్విఘ్నముగా యుద్ధమునకుఁ దలపడెను. ఒక యరగంటలోపలనే గంగాధరుని కాయమెల్ల గాయములచే నిండిపోయెను. గంగాధరుఁ డాతని ధాటికోర్వఁజాలక పారిపోయెను.

ఆసమయమున సరిగా సూరయ్యకు యుద్ధరంగముననే యాతని సోదరుఁడగు పాపయ్య మరణవార్త పిడుగడచిన చందమున వినఁబడెను. ఆవీరుని గుండె చెదరిపోయెను. భ్రాతృ మరణశోకము హృదయమున వశముగా వచ్చి యావరించెను. ఆతఁడు కాళ్ళాడక రణముననే కూలఁబడియెను. అతఁడు శౌర్యశాలియును సన్నగారి మరణము నెన్నఁడుం దలంచియుండలేదు. అట్టి ఘోరవార్త చెప్పఁబడినతోడనే యాతని దుఃఖము పారము లేనిదయ్యెను.

"హా! సోదరా! పాపయ్యా! శౌర్యశాలివగు నీవే యస్తమించితివా! పిఠాపురరాజ్యలక్ష్మి నిర్భాగ్యురాలయ్యెగా! వీరరసావతారమవని నిరంతరము తలంచుచుండు మాకిఁక నీవు కానిపింపవుగదా! సోదరా! రాజగు నీలాద్రి కిఁక నెవ్వరుతోడు? అన్నా! యని నేనెవ్వరినిఁ బిలువఁగలను? నేనేమొగముతో నిన్నుఁబాసి యింటికిఁ బోవఁగలను? ఇఁక నాకీశరీర మేల? రణమేల? నీసుగుణముల నెంతవర్ణించినను దనివి తీరదుగదా! తీరని నాదుఃఖము నెంతని మ్రింగుదును? దుర్మార్గుఁడగు చింతపల్లి గంగాధరుని మూలమునఁ బిఠాపుర వెలమవీరవర వినాశము సంభవించుచున్నదా! హా శౌర్యరాశీ! కూలిపోయితివా!—"యని సూరయ్య దుఃఖింపఁ జొచ్చెను.

... ...

గంగాధరుఁ డవమాన దుఃఖముచేతను, గాయములవలని బాధచేతను, రోషక్రోధములచేతనుఁ గలతఁజెందిన హృదయముతో రణరంగమునుండి పారిపోయి సమీపమునందలి మొగలిడొంకల చాటున దాఁగుకొనియెను. ఆతని యొడలును మనస్సును భగభగమండుచుం

పోవుచుండెను. శౌర్యమేమియుఁ బనిచేయులేదు. ఇఁక తన స్వభావ మగు కపటమున్నది. కపటముచేతనయిన నెటులో సూరయ్యను వధింపవలయునను పూనికఁబూని యుండెను.

ఆతని కప్పుడు నమ్మినబంట్లు కిరాతులు పదిమంది యుండిరి. గంగాధరుఁడు వారినిఁ బిలిచెను.

నల్లని భీకరకాయములతోడ పదిమంది మాలలును వచ్చి యెదుట నిలచిరి. గంగాధరుఁడనిన వాండ్రికెంతో విశ్వాసము. ఆమాలల కన్నులు మద్యపానమువలనఁ గావలయు నెఱ్ఱగానుండెను. గంగాధరుఁడు మాలలవంకఁజూచి—"సూరయ్యను వధింపవలయును రా! అనిపలికెను.

కిరా—(ఆశ్చర్యముతో) ఏమిబాబూ! దానినంత తేలికగాఁ జెప్పుచున్నారు! అది యెంత సులభకార్యమా!

గంగా—సూరయ్య యిప్పుడు సోదరునియొక్క గాఢతరంబైన గాయంబువార్తనువిని నేలపైఁ బడియున్నాఁడు. ఇప్పుఁడాతనిఁ జంపుట తిసులభము. పాపయ్య మరణిసమానుఁడు. ఆతఁడొక్కఁడును మరణించినచో నిఁక మనకు శత్రువుఁడు లేకుండఁబోవును.

కిరా—అవును; అదినిజమేయయినను సూరయ్య మహావీరుఁడు. ఆతనిఁ జూచుటతోడనే మాశరీరములు వణకును. దగ్గఱకుఁ బోయిన ముక్కముక్కలుగా నొనరింపఁడా!

గంగాధరుఁడు తన వద్దనున్న తుపాకి నొసంగెనుఁ ఒసంగి వారినిఁ జూచి—

"దీనినిఁ జూడుఁడు—చీకఁటిపడినను రణకోలాహలమణఁగలేదు. ఈతుపాకి దీనితోఁగాల్చినచో నాతండు మరణించుటకేమియు నడ్డము లేదు. ఆమొగలిపొదలకు సమీపమునందున్న వివిక్తస్థలమున సూరయ్య కూర్చుండి తనదుభాతృగాయంబుఁజూచి దుఃఖించుచునే మఱచి